చేసిన ప్రతి పనిలోనూ ఆనందం దొరక్కపోవచ్చు కానీ ఏదీ చెయ్యకుండా మాత్రం ఆనందాన్ని పొందలేం.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, Rajahmundry, Kakinada, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

RNI No.52722/90 సంపుటి: 38 సంచిక : 135 విశాఖపట్నం, 03 మార్చి 2026 మంగళవారం E-mail : vspnews@gmail.com పేజీలు : 6 వెల : రూ.2.00



అభినందనలు అయినా..
సంతాపం అయినా...
వ్యాపార ప్రకటన అయినా...
విషయం ఏదైనా..
అతి తక్కువ ఖర్చుతో
ఎక్కువ మందికి చేరవేసే చక్కటి వేదిక
విశాఖ సమాచారమ్ దినపత్రిక
Contact :
9100986584, 95535 74250


## బాణసంచా పేలుడు ఘటన..

## శివకాశీ వెళ్లి స్టడీ చేయండి: సీఎం చంద్రబాబు ఆదేశం



**అమరావతి విశాఖ సమాచారం :** బాణసంచా పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా.. తమిళనాడులోని శివకాశీ వెళ్లి స్టడీ చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌పై సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల సమర్థత పెరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. పింఛన్ల పంపిణీలో లోటుపాట్లు తలెత్తే గ్రామాలు, వార్డులపై దృష్టి పెట్టాలన్నారు. 'దీపం' సిలిండర్ల డెలివరీలో డబ్బులు వసూలు చేయకుండా చూడాలన్నారు. బస్టాండ్లలో సౌకర్యాలు, పౌరుగు సేవలు మెరుగ్గా ఉండాలని సూచించారు. అన్ని బస్టాండ్లలోని శౌచాలయాలకు మరమ్మతులు చేయించాలని ఆదేశించారు.

## రాజధానిలో నిర్మాణ పనుల ఆలస్యంపై మంత్రి నారాయణ ఆగ్రహం



**అమరావతి విశాఖ సమాచారం :** రాజధాని ప్రాంతంలోని నేలపాడులో నిర్మిస్తున్న గెజిటెడ్ అధికారులు, గ్రూప్-డి క్వార్టర్స్‌తో పాటు వివిధ నిర్మాణాల పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. పనులు ఆలస్యం చేస్తున్నారంటూ కాంట్రాక్ట్ సంస్థలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు అందుకు తగినవిధంగా నిర్మాణ సంస్థలు పని చేయాలన్నారు. పని చేయలేకపోతే వెళ్లిపోవాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులపై అసహనం వ్యక్తం చేశారు. షాపూర్ జీ పల్లోంజీ కన్‌స్ట్రక్షన్ సంస్థకు చెందిన ఇద్దరు ప్రతినిధులను పంపించేయాలని ఆదేశించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాజధానిపై వైకాపా నాయకులు చేసే విమర్శలు అర్థరహితమని అన్నారు. ఆ పార్టీ నేతలు చేసే ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. ఉద్యోగులకు నిర్మిస్తున్న 4,026 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడకుండా ఉండి ఉంటే ఇప్పటికే అన్నీ అందుబాటులోకి వచ్చేవని చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిపెట్టామన్నారు. రానున్న మూడేళ్లలో పరిపాలనకు సంబంధించిన భవనాలను అందుబాటులోకి తెస్తామన్నారు. రోడ్ల పనులు 3 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వర్షాకాలంలో నిర్మాణపనులకు ఇబ్బందిలేకుండా భూగర్భ పనులు ముందుగా పూర్తిచేస్తామని తెలిపారు.

## కార్నీ పర్యటన వేళ.. భారత్-కెనడా మధ్య యురేనియం డీల్

**హైదరాబాద్:** భారత్-కెనడా మధ్య కీలక ఒప్పందం కుదిరింది. సోమవారం 2.6 బిలియన్ డాలర్ల విలువైన యురేనియం సరఫరా ఒప్పందం మీద రెండుదేశాలు సంతకాలు చేశాయి. అలాగే సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం పై చర్చలు జరిపేందుకు అంగీకారం కుదిరింది. హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్రమోదీ, కెనడా ప్రధాని మార్క్ కార్నీ మధ్య జరిగిన సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో పౌర అణుఇంధన కార్యక్రమానికి నిరంతరాయ సరఫరాను నిర్ధారించడమే ఈ డీల్ ఉద్దేశం. చిన్న మాడ్యులార్ రియాక్టర్లు, అధునాతన రియాక్టర్లపై కలిసి పనిచేయనున్నామని మోదీ (గ్రావీ వీశీఎఱ) తెలిపారు అలాగే 2026 చివరినాటికి సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై కొలిక్కి రావాలని రెండు దేశాలు నిర్ణయించుకున్నట్లు కార్నీ వెల్లడించారు.

**స్వామి వివేకానంద సూక్తిని గుర్తుచేసుకున్న కెనడా ప్రధాని**

1893లో స్వామి వివేకానంద కెనడాలో పర్యటించిన విషయాన్ని మార్క్ కార్నీ గుర్తుచేసుకున్నారు. "లేవండి.. మేల్కొనండి.. లక్ష్యం చేరేవరకు ఆగకండి" అని వివేకానంద సూక్తిని ప్రస్తావించారు. ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు కార్నీ భారత్‌లో పర్యటిస్తున్నారు.

## 'ధారావి' పేదరికం చూడటానికి రూ.15,000..



ఆసియాలోనే అతిపెద్ద మురికివాడ ధారావిని చూడడానికి విదేశీ పర్యాటకులు ఆసక్తి చూపిస్తుంటారు. దీనిని అవకాశంగా చేసుకొని అక్కడి కొందరు వ్యక్తులు ధారావి స్లమ్ టూర్ పేరిట కొత్త వృత్తి చేపట్టారు. ఇందులోభాగంగా మురికివాడ సందర్శనకు వచ్చిన విదేశీయుల నుంచి అత్యధికంగా రూ.15 వేలు వసూలుచేస్తున్నట్లు జాతీయ మీడియా వెల్లడించింది. సాధారణంగా దేశంలోని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన 2లో

## ఇరాన్ దాడుల వేళ.. కువైట్‌లో కూలిన అమెరికా యుద్ధ విమానం



**ఇజ్రాయెల్:** పశ్చిమాసియాలో మూడోరోజు ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కువైట్‌లో ఓ అమెరికా యుద్ధ విమానం కూలిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. వాటిని ఇరాన్ మీడియా సంస్థ షేర్ చేసింది. కువైట్ గగనతలంలో ఉన్న ఆ యుద్ధ విమానం మంటల్లో చిక్కుకొని కిందపడింది. అందులో ఉన్న ఇద్దరు పైలట్లు సురక్షితంగా బయటపడ్డారని సమాచారం. ఆ జెట్ అమెరికా నుంచి వచ్చిందా..? ఇజ్రాయెల్ పంపిందా..? అనే దానిపై స్పష్టత లేదు. అంతేకాక కొన్ని కథనాలు ఆ ఫైటర్ జెట్‌ను ఖీ-15గా పేర్కొనగా.. మరికొన్ని ఖీ/ూ-18 కావొచ్చని చెప్తున్నాయి. ఈ రెంటింటినీ తయారుచేసింది అమెరికానే. ఈ ఘటనపై కువైట్ రక్షణశాఖ ప్రకటన చేస్తూ.. పలు యూఎస్ మిలిటరీ విమానాలు కూలిపోయాయని వెల్లడించింది. ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టి, వాటిల్లో ఉన్న సిబ్బందిని రక్షించామని పేర్కొంది. అయితే అవి కూలడానికి గల కారణాలను మాత్రం వెల్లడించలేదు.

## భాగవతంలో రాధ గూఢనాయకి..!

**-12వ రోజు ప్రవచన యజ్ఞంలో సామవేదం షణ్ముఖ శర్మ**



ప్రవచిస్తున్న సామవేదం షణ్ముఖ శర్మ

**విశాఖపట్నం, మార్చి 2:** భాగవతంలో రాధ శ్రీకృష్ణ పరమాత్ముడికి గూఢ నాయకి అని వాగ్దేవీ వరపుత్ర సామవేదం షణ్ముఖ శర్మ అన్నారు. ఋషి పీఠం, సత్సంగం, విశాఖపట్నం ఆధ్వర్యాన ఎంవీపీ కాలనీ, ఆరో సెక్టార్, ఎబీసీ పార్కులో 14 రోజుల శ్రీమద్భాగవవ ప్రవచన యజ్ఞం 12వ రోజైన సోమవారం సాయంత్రం ప్రవచనకర్త వృషభాను కుమార్తె రాధా దేవి చరిత్ర బృందావన రసయోగులకు తెలుస్తుందన్నారు. శరత్తు రాత్రిలో శ్రీ కృష్ణ పరమాత్ముడి వేణుగానం, ధర్మోపదేశం వినే యోగం పరమాత్మ అనుగ్రహం పొందినవారికి మాత్రమే లభించిందన్నారు. రాసలీల, సిద్ధ లీల, యోగలీల, ఫలలీల అనేవి అర్థం చేసుకోవడం అందరివల్లా కాదన్నారు. అంతర్ధానమైన శ్రీకృష్ణ పరమాత్ముని వెతుక్కుంటూ రాత్రివేళ వనం నుంచి వనంలోకి వెళ్లిన గోపికలకు కొంత దూరం వెళ్లాక స్వామి అడుగు జాడలు కనిపించాయన్నారు. ఆ తర్వాత స్వామి పాదాలతోపాలు ఒక దివ్య స్త్రీ అడుగులు కనిపించాయి ఆమెయే రాధ అని వివరించారు. 2లో

## ఇరాన్‌తో యుద్ధం..

### 4-5 వారాల పాటు జరగొచ్చు:

### ట్రంప్ కీలక వ్యాఖ్యలు

**అమెరికా :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ తో యుద్ధం మరికొన్ని వారాల పాటు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పూర్తిస్థాయిలో కొనసాగుతోందని వెల్లడించారు. ఈసందర్భంగా తనపై గతంలో జరిగిన హత్యాయత్నాల ఘటనలను అధ్యక్షుడు ప్రస్తావించారు. "ఖమేనీ ప్రోద్బలంతో నాపై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగాయి. కానీ, నేను మొదటి ప్రయత్నంలోనే అతడి కథ కంచికి చేర్చా. నన్ను పట్టుకోకముందే నేనే అతడిని పట్టుకొన్నా. ఇరాన్‌పై ఆపరేషన్ క్లిష్టమైనదే.. కానీ విస్తృత స్థాయిలో దాడులు జరుపుతున్నాం. అవసరమైతే ఈ ఆపరేషన్ నాలుగు నుంచి ఐదు వారాలు కొనసాగొచ్చు. యుద్ధ తీవ్రతను ఇదేవిధంగా కొనసాగించడం ఇజ్రాయెల్ అమెరికాకు కష్టమేమీ కాదు. మరోవైపు, చర్చల కోసం మా దౌత్య మార్గాలు ఇప్పటికీ తెరిచే ఉన్నాయి. అయితే, చర్చలు జరుగుతాయో, లేదో చెప్పలేం" అని ట్రంప్ వెల్లడించారు.

**ఎంతమంది సైనికులు మరణించినా..**

ఈ ఆపరేషన్‌లో ఇప్పటివరకు అమెరికాకు చెందిన ముగ్గురు సైనికులు మరణించినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ధ్రువీకరించింది. దీనిపై ట్రంప్ స్పందిస్తూ.. తమ సైనికుల మృతికి ప్రతీకారం తీర్చుకుంటామన్నారు. అయితే, యుద్ధం ముగిసేలోపు మరింత ఎక్కువమంది అమెరికా సైనికులు మృతిచెందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ దాడుల వల్ల ఇరాన్‌లో దాదాపు 200 మంది మరణించినట్లు తెలుస్తోంది. ఖమేనీతో పాటు పలువురు సీనియర్ మిలిటరీ కమాండర్లు, రాజకీయ ప్రముఖులు కూడా మృతి చెందినట్లు సమాచారం.

**ఆయుధాలు వీడితే..: ట్రంప్ ఆఫర్**

ఇదిలాఉండగా.. ఇరాన్ ఐఆర్‌జీసీ, మిలిటరీ దళాలు ఆయుధాలు వీడితే వారికి రక్షణ కల్పిస్తామని తరువాయి 2లో..

### గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకొచ్చేందుకు చర్యలు:

## ఏపీ మంత్రి శ్రీనివాస్



**అమరావతి విశాఖ సమాచారం :** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగువారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టామని ఏపీ ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆయా దేశాల్లో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల కారణంగా విమానాశ్రయాల్లో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంశంపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (ఏపీ ఎన్ఆర్‌టీఎస్) కో ఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. స్థానికంగా ఉన్న ఇండియన్ ఎంబసీ సేవలను, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు తమ వివరాలను ఏపీ ఎన్ఆర్‌టీఎస్ 24/7 హెల్‌లైన్ 0863-2340678, వాట్సాప్ +91 85000 27678 నంబర్లకు తెలియజేయవచ్చని, ఈమెయిల్: helpline@apnrts.com ద్వారా సంప్రదించి సహాయం పొందాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు.

## కో-పైలట్ సీట్‌లో.. నిద్రపోయిన ఏవియేషన్ సంస్థ యజమాని కుమారుడు

**హైదరాబాద్:** ప్రైవేటు విమాన సర్వీసుల సంస్థ వీఎస్ఆర్ వెంచర్స్ తీరుపై అజిత్ పవార్ కుమారుడు జై పవార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సంస్థకు చెందిన మరో విమానం ప్రయాణిస్తున్న సమయంలో.. యజమాని కుమారుడు రోహిత్ సింగ్ కో పైలట్ సీట్‌లో నిద్ర పోతున్న వీడియోను జై సోషల్ మీడియాలో షేర్ చేశారు. విమానం ప్రయాణిస్తుండగా.. రోహిత్ కో పైలట్ స్థానంలో కూర్చొని నిర్లక్ష్యంగా వ్యవహరించాడని ఆరోపించారు. కొంతకాలం క్రితం వీఎస్ఆర్ సంస్థకే చెందిన విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ సహా మరో నలుగురు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. రోహిత్ సింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌ను జై కోరారు. ఈ ఘటనపై దర్యాప్తు పూర్తయ్యే వరకు అతడిని అరెస్ట్ చేయాలని.. అన్ని వీఎస్ఆర్ విమానాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విమాన ప్రమాదంలో తన తండ్రి మృతిచెందినట్లుగా ఇంకెవరికీ జరగకూడదన్నారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఉద్యోగులు శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి.

**విశాఖపట్నం విశాఖ సమాచారం :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో ఎంతో బాధ్యతగా సుదీర్ఘకాలం ఉద్యోగ విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రతి ఒక్కరి ఉద్యోగి శేష జీవితం ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి పేర్కొన్నారు. శనివారం ఆయన మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో వివిధ హోదాలలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులను సన్మానించారు.

ఈ సందర్భంగా అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ కాలంలో తన కుటుంబము కంటే అధిక కాలాన్ని సంస్థ కొరకు పని చేశారని పేర్కొన్నారు. నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న పర్యవేక్షకులు ఎన్.రాజ్యలక్ష్మి తో పాటు ఒక జూనియర్ అసిస్టెంట్, టాక్స్ కలెక్టర్, మజ్దూర్, ఫిట్టర్ హెల్పర్, డ్రైవర్, ఏడుగురు పి.హెచ్.వర్కర్లు, ఒక ఎమ్.టి.ఎస్, ఒక అవుట్ సోర్సింగ్ వాచ్ మేన్ మొత్తం 15 మంది ఉద్యోగ విరమణ పొందారని, వారందరి శేష జీవితాలు 2లో..

## కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడి..



**దుబాయ్, :** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులతో పశ్చిమాసియా అల్లకల్లోలంగా మారింది. తమ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా ఇరాన్ (×తీఘఅ కొతీఱనెవం) దాడులు చేపట్టింది. దీంతో పరిస్థితులు మరింత దిగజారాయి. కువైట్‌లోని అమెరికా ఎంబసీపై ఇరాన్ డ్రోన్ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతంలో పొగ దట్టంగా అలముకుంది. అంబులెన్స్‌లు, అగ్నిమాపక యంత్రాలు అక్కడికి చేరుకున్నట్లు పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి.

**దుబాయ్, దోహాల్లో పేలుళ్లు..**

మరోవైపు, ఇరాన్ డ్రోన్ దాడులతో బహ్రెయిన్ రాజధాని మనామాతో పాటు దుబాయ్, దోహా, అబుదాబిలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఇరాక్‌లోని ఎయిర్‌పోర్టు సమీపంలో రెండు డ్రోన్లను ఆ దేశ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చేశాయి. సైప్రస్‌లోని బ్రిటన్ నౌకాదళ స్థావరంపై డ్రోన్ దాడి జరిగింది. ఈ దాడిలో స్వల్ప నష్టమే జరిగిందని సైప్రస్ ప్రభుత్వం వెల్లడించింది. ఇక, ఇజ్రాయెల్‌లో సైరన్ల మోత మోగుతోంది. ఇరాన్ నుంచి వచ్చే క్షిపణులను తమ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ అడ్డుకుంటోందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ వెల్లడించాయి. అమెరికాతో చర్చల ప్రసక్తే లేదు: ఇరాన్

ఈసందర్భంగా యుద్ధం ఆపేందుకు మధ్యవర్తులతో ఇరాన్ సంప్రదింపులు జరుపుతోందంటూ వస్తోన్న వార్తలను ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి అలీ లరిజానీ ఖండించారు. యుద్ధం విషయంలో అమెరికా (ఖూూ)తో చర్చలు జరిపే ప్రసక్తే లేదని 'ఎక్స్' వేదికగా స్పష్టంచేశారు. "ఈ దాడులను మేం మొదలుపెట్టలేదు. ట్రంప్ తన తప్పుడు ఆకాంక్షలతో ఈ ప్రాంతాన్ని సంక్షోభంలోకి నెట్టేశారు. ఇజ్రాయెల్ అధికార కాంక్ష కోసం అమెరికా సైనికులను బలి చేస్తున్నారు" అని అలీ లరిజానీ ఆగ్రహం వ్యక్తంచేశారు.

మొదటి పేజీ తరవాయి భాగం

# ఇరాన్‌తో యుద్ధం..

వీడితే వారికి రక్షణ కల్పిస్తామని ట్రంప్ వెల్లడించారు. లేదంటే వారికి చావు తప్పదని హెచ్చరించారు. తన ఆఫర్‌ను వాడుకొని ఇరాన్ ప్రజలు స్వేచ్ఛ పొందాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత క్లిష్టమైన, భయంకరమైన మిలిటరీ దాడులను చూస్తున్నామని అమెరికా అధ్యక్షుడు తెలిపారు. ఇరాన్ దీర్ఘశ్రేణి అణ్వాయుధాలను కలిగిఉండటం.. అమెరికా భద్రతకు పెనుముప్పు అని పేర్కొన్నారు. దాన్ని అడ్డుకోవడమే కోసమే తాము ఈ దాడులు చేపట్టామన్నారు. తమ లక్ష్యాలన్నీ నెరవేరేవరకు ఈ ఆపరేషన్ కొనసాగుతుందని పునరుద్ఘాటించారు.

## 'ధారావి' పేదరికం చూడటానికి రూ.15,000..

వసూలుచేస్తున్నట్లు తెలిపింది. అక్కడి పరిస్థితులను వివరించడానికి గైడ్‌లను సైతం ఏర్పాటుచేస్తున్నారంది. ప్రస్తుతం ధారావిలో మురికివాడల పర్యాటకం అక్కడి ప్రజలకు ఒక కుటీర పరిశ్రమగా మారిందని పేర్కొంది.

గతంలో ఇటువంటి పర్యటనలను శిక్షణ పొందిన గైడ్లు నిర్వహించేవారని.. ప్రస్తుతం ధారావిలోని ప్రజలే గైడ్లుగా మారారని జాతీయ మీడియా తెలిపింది. ఈ విషయంపై స్థానికుడు ఓంకార్ ధమాలే మాట్లాడుతూ.. మురికివాడలను చూడడానికి రోజూ దేశంలోని వివిధ రాష్ట్రాల సందర్శకులు, విదేశీయులు వస్తారని అన్నాడు. ముఖ్యంగా వారు ధారావిలోని లెదర్ మార్కెట్ వీధిని చూడడానికి ఆసక్తి చూపిస్తారన్నాడు. అందువల్లే తాము తమ పేదరికం నుంచి డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు. చదువుకొని, ఇంగ్లిష్ వచ్చిన తమ మురికివాడలోని వారు విదేశీయులకు గైడ్లుగా పని చేస్తారని అన్నాడు. ఒక్కో విదేశీయుడి నుంచి అత్యధికంగా రూ.15 వేలు వసూలుచేస్తామని.. ఆ విధంగా రోజుకు ఐదుగురికి మురికివాడలు చూపించినా రూ.75వేలు సంపాదిస్తామని తెలిపాడు.

# భాగవతంలో రాధ గూఢనాయకి..!

రాధాదేవి సర్వ శక్తుల స్వరూపం. భగవత్ సాన్నిహిత్యం వల్ల, భగవదానుగ్రహం వల్ల ప్రసరించే ప్రేమ పేరే కారుణ్యం అని సామవేదం చెప్పారు. ప్రేమ రాధ స్వరూపం. రాధాదేవి అనుమతి తోనే శుద్ధమైన భక్తి లభిస్తుందన్నారు. రాధా కృష్ణుల ప్రణయం ఒక దివ్యమైన అనుభూతి రాధా తత్వమే గోపీ తత్వమని ఆయన చెప్పారు. రాధ శబ్దం వ్యుత్పత్యర్థం సామవేదంలో ఉంటుందన్నారు. అన్ని అభీష్టాలూ నెరవేర్చేదే రాధ. మనస్సు నిండా పరమాత్మ తత్వమే నిండి ఉంటే మరే ఇతర కోరికలు ఉండవని దానికి అర్థం చెప్పారు. గోపికలు (యోగినులు) బ్రహ్మకామనతో తపించేవారు. రసేశ్వరి, రస నాయకి అనే ఇతర పేర్లు కూడా రాధకు ఉన్నాయని రాసలీలకు అధిష్ఠాత దేవిగా, రసమండల నాయకిగా ఆమెను అభివర్ణించారు. రాధా కృష్ణులను బృందావనంలో యుగళ కిశోరం అని పిలుస్తారని వాళ్లిద్దరూ 12 ఏళ్ల వయస్సువారిలాగే అందరికీ అగుపిస్తారని సామవేదం చెప్పారు. బృందావనాన్ని ఆశ్రయించినవారికి లౌకిక సుఖాలు అక్కర్లేదని ఆయన పేర్కన్నారు. భక్తిలో ఆచార్య స్థానం గోపికలదే. ఉత్కృష్ణమైన చిత్త వృత్తికి భక్తికి గోపికలను ఉదాహరిస్తారన్నారు. బృందావనంలో చెప్పుకోదగ్గ రాధా కృష్ణ ఆలయాలు ఐదువేల పై చిలుకు ఇప్పటికీ ఉంటాయని సామవేదం వివరించారు. విశేష సంఖ్యలో హాజరైన భక్తజనంతో ఆ ప్రాంగణమంతా కిటకిటలాడింది.

-రాజహంస 9490263115

# ప్రపంచంలోనే తొలి ఏఐ కేబినేట్ మంత్రి..! ఎందుకోసం అంటే..




ఇంతవరకు ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ ఆర్థిక రంగం, ఎంటర్‌టైన్‌మెంట్, రవాణ, ఆరోగ్య సంరక్షణ వరకు అన్నింటిలోకి వచ్చేసి తన సత్తా ఏంటో చూపించింది. దాంతో అస్సలు ఇక మ్యాన్‌పవర్‌తో పనిలేదు, అస్సలు ఉద్యోగాలు కూడా ఉండవేమో అనే గుబులు అందరిలోనూ పెంచేసింది. అలాంటి తరుణంలో మరో బాంబు పేల్చింది ఏఐ. రాజకీయాల్లో కూడా తన ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అయ్యి..పాలకులకు పనిలేకుండా చేస్తుందో లేక పాలకులే అవసరం లేకుండా అంతా సాంకేతికత మయం అవుతుందో తెలియాల్సి ఉంది. ఇదంతా ఎందుకంటేఓ దేశంలో ఏఐ.. ఏకంగా మంత్రిగా పాలన సాగిస్తోంది. అంతేగాదు రాజకీయాల్లో మహామహులునే తలదన్నేలా చక్రం తిప్పబోతోంది. ఔను ఇదంతా నిజం. ఇంతకీ ఇదంతా ఎక్కడంటే..

అల్బేనియా దేశం ఆ చొరవను తీసుకుని సరికొత్త అధ్యయనానికి తెరతీసింది. పైగా అవినీతిని నిర్మూలించడం కోసం పాలిటిక్స్‌లోని ఏఐ సాంకేతికతను తీసుకొస్తున్నట్లు పేర్కొంది. ఆ నేపథ్యంలోనే ఏఐ డియెల్లా అనే మహిళా కేబబినేట్ మంత్రినే నియమించి అందర్ని విస్తుపోయాలా చేసింది అల్బేనియా ప్రభుత్వం. అంతేగాదు ప్రపంచంలోని మొట్టమొదటి ఏఐ కేబినేట్ మంత్రిని నియమించుకున్న దేశంగా అల్బేనియా వార్తల్లో నిలిచి, హాట్‌టాపిక్‌గా మారింది.

**అల్బేనియాలో ఈ ఏఐ మంత్రి పాత్ర..**

ఒకానొక సమ్మర్‌లో ప్రధాన మంత్రి ఏడీ రామ మాట్లాడుతూ..ఏదో ఒక రోజు ఏఐ డిజిటల్ మంత్రి, ప్రధాన మంత్రి కూడా రావొచ్చేమో అని కామెడీగా అన్నారు. ఇలా అన్నారో లేదో ఊహకందని విధంగా ఆ రోజు రానే వచ్చేయడం విశేషం. ఇటీవలి జరిగిన సోషలిస్ట్ పార్టీ సమావేశంలో ఏయే మంత్రులు తదుపరి పదవికి కొనసాగుతారో, ఎవరో వెళ్లిపోతారో ప్రధాని రామ ప్రకటించారు. ఆ సమయంలోనే మానవేతర సభ్యురాలు డీయోల్లా అనే మహిళా ఏఐని కూడా ఆయన నేతలకు పరిచయం చేశారు.

ఆమె భౌతికంగా హాజరు కానప్పటికీ ఈ సమావేశంలో తొలి సభ్యురాలు ఆమెనే. కృత్రిమ మేధస్సుతో (ఏఐ) సృష్టించబడిన ఏఐ మంత్రి అని పార్టీ సభ్యులకు తెలిపారు. అంతేగాదు ఇది సైన్స్ ఫిక్షన్ కాదని, డీయెల్లా విధి అని నాయకులకు చెప్పారు. తమ దేశంలోని అవినీతి నిర్మూలనే ధ్యేంగా ఈ ఏఐ మంత్రిని తీసుకొచ్చినట్లుగా వెల్లడించారు కూడా. ఇక ఈ ఏఐకి టెండర్లపై నిర్ణయాలు తీసుకునే బాధ్యత అప్పగించినట్లు కూడా తెలిపారు. అదంతా దశల వారీగా జరుగుతుందని, పైగా నూటికి నూరు శాతం అవినీతికి తావివ్వకుండా జరుగుతుందని చెప్పుకొచ్చారు. సింపుల్‌గా చెప్పాలంటే అల్బేనియా ప్రభత్వం చేసిన నిజమైన రాజకీయ చర్యగా అభివర్ణిస్తున్నారు నిపుణులు. ఇక ఈ ఏఐ మంత్రి గారు వాయిస్ కమాండ్‌ల ద్వారా బ్యూరోక్రాటిక్ అభ్యర్థనలను ప్రాసెస్ చేస్తూనే ఉన్నా..

## పారిశుద్ధ్య పనుల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ కనబరచండి

**విశాఖపట్నం విశాఖ సమాచారం**: పారిశుద్ధ్య పనుల నిర్వహణలో అశ్రద్ధ వహించకుండా రోడ్లు, కాలువలు, ఫుట్పాత్ లు నిత్యం పరిశుభ్రంగా తీర్చిదిద్దేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ప్రతి ఇంటి నుండి వ్యర్థాల సేకరణకు వచ్చే క్లాప్ వాహనాల రాకపోకలను గమనించేందుకు ప్రజల అవగాహన కొరకు క్లాప్ వాహనాలకు విజిల్స్ సౌండ్ సిస్టమ్ తప్పనిసరిగా అమర్చి అమలు చేయాలని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నార్త్ జోన్ 42వ వార్డు పరిధిలోని రైల్వే న్యూ కాలనీ, తాటిచెట్లపాలెం తదితర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి ఆలసత్వం వహించకుండా ఎప్పటి చెత్తను అప్పుడే తొలగించే చర్యలు చేపట్టాలని ప్రజా ఆరోగ్య అధికార్లను ఆదేశించారు. తాటిచెట్లపాలెం, న్యూ కాలనీ తదితర ప్రాంతాల్లో ఫుట్పాత్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తుండడం గమనించి, ఫుట్ పాత్ పై ఆక్రమణలు తొలగిస్తున్నప్పటికీ మరల యధా స్థితిలో ఆక్రమణలు జరుగుతున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని సౌత్, నార్త్ జోనల్ కమిషనర్లను కమీషనర్ వాకిటాకీ ద్వారా ఆదేశించారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరిస్తున్న క్లాప్ వాహనాలపై విజిల్ సౌండ్ లేనందున ప్రజలకు చెత్త తీసుకెళ్లే వాహనం వచ్చిందని ఎలా తెలుస్తుందని , ప్రజలు క్లాప్ వాహనాలను గమనించేందుకు తప్పనిసరిగా ప్రతి క్లాప్ వాహనానికి విజిల్స్ సౌండ్స్ సిస్టమ్ అమర్చి వినియోగించేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్ ను వాకిటాకీ ద్వారా ఆదేశిస్తూ పారిశుద్ధ్య నిర్వహణపై పలు సూచనలు చేశారు.

# ఫోటోగ్రాఫర్ రంగాజీకి ఘన సత్కారం...




**విశాఖపట్నం, (విశాఖ సమాచారం):** శ్రీ స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు ముగింపు పై, రామకృష్ణ జయంతోత్సవాలు ముగింపు పై వివేకనంద సంస్థ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వివేకానంద సంస్థ 24 సంవత్సరాలుగా నిత్య అన్నదానాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు, 25వ సంవత్సరంలో కూడా అన్నదానాలు ముమ్మరంగా చేయాలని సమావేశంలో సభ్యులందరూ తీర్మానించారు. జయంతోత్సవాలలో విరాళాలు ఇచ్చిన సభ్యులందరినీ యోగ మాస్టర్ గణేష్ గారు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కోదండరావు గారి చేతుల మీద ఘనంగా సత్కరించారు. శ్రీ స్వామి వివేకనంద సంస్థ నందు 24 సంవత్సరాలుగా, ఫోటోగ్రాఫర్ గా సేవలు అందిస్తున్న రంగాజీని వివేకానంద సంస్థ వారు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు మరియు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# అతిథి ఆధ్యాపకుల దీక్షకు మాజీ ఎంపీ హర్ష కుమార్ మద్దతు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారం):** ఆంధ్ర యూనివర్సిటీలో జరుగుతున్న అతిథి అధ్యాపకుల నిరసన దీక్షలు 15 రోజుకు చేరుకున్నాయి. ఈరోజు ఆంధ్ర యూనివర్సిటీ పూర్వ విద్యార్థి మరియు మాజీ ఎంపీ హర్ష కుమార్ ఈరోజు దీక్ష శిబిరాన్ని సందర్శించారు . అతిథి అధ్యాపకులు చేస్తున్న నిరసన దీక్షకు ఆయన మద్దతు పలికారు. రోజువారి పనిచేసే దినసరి కూలి పని వారికి కూడా రోజువారి వెయ్యి రూపాయలు వేతనం ఉన్నదని అతిథి అధ్యాపకులకు రోజువారి వేతనం 225గా ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అతిథి అధ్యాపకులకు నెలవారి జీతాలు ఇవ్వాలని ఎంపీ గారికి తెలియజేశారు. ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్ లో కూడా అతిథి అధ్యాపకులను ఎడ్ హాక్ ఫ్యాకల్టీగా చూపించారని మా సేవలో అన్ని రకాలుగా వెట్టిచాకిరి చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. మద్దతు తెలిపిన వారిలో రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ జాన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అధ్యక్షుడు డాక్టర్ ఎం సురేష్ మీనన్ ,డా.ప్రసాద్, డాక్టర్ శేషు, దేవదానం విక్రమ్, ప్రసాద్ సురేంద్ర ,అంబేద్కర్, కోమలి చందన రజిని దివ్య, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పత్రికల సమస్యలను పరిష్కరించాలి

**--వెరిఫికేషన్ పేరుతో అక్రిడేషన్లు ఆపితే సమాచార శాఖను ముట్టడిస్తాం.**

**--జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి**

**--లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో తీర్మానం.**

**విశాఖపట్నం , విశాఖ సమాచారం** :స్థానిక పత్రికలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని వాటిని పరిష్కరించాలని లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం తీర్మానించింది. సోమవారం నగరంలోని డాబా గార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు



పి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గతంలో పలుమార్లు వెరిఫికేషన్ జరిగిందని మరొకసారి 5వేలు సర్కులేషన్ దాటిన స్మాల్ పత్రికలకు వెరిఫికేషన్ అవసరం లేదని , రాష్ట్రంలో ఎక్కడా వెరిఫికేషన్ లేదని సమావేశం అభిప్రాయపడింది. ఇలాంటి వేధింపులు ఆపకపోతే సమాచార శాఖను ముట్టడిస్తామని హెచ్చరించారు. నాన్ ఎంప్యానల్డ్ దినపత్రికలకు ,10లోపు సర్కులేషన్ కలిగిన ఎంప్యానల్డ్ పత్రికలకు ప్రెస్ అక్రిడేషన్లు పెంచాలని తీర్మానించారు. స్థానిక పత్రికల్లో వార్తలు రాసే ఫ్రీలాన్సర్లకు అక్రిడేషన్ సదుపాయం




కల్పించాలన్నారు.రాష్ట్ర , జిల్లాస్థాయిలలో ప్రభుత్వం స్థానిక దిన పత్రికలు, పిరియాడికల్స్ కు తగినన్ని యాడ్స్ విడుదల చేసి సహకరించాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో హామీ మేరకు నాలుగు సెంట్లు చొప్పున జర్నలిస్టులకు ఉచితంగా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రూ.10వేలు చొప్పున పెన్షన్ల సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులు నివారణకు అటాక్స్ కమిటీలను వేయాలని , ప్రమాద బీమా సదుపాయం కల్పించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పూజారి సత్యనారాయణ, హరినాథ్, కె.ఎం.కీర్తన్ రావు, గుప్తా, మెట్ట కృష్ణారావు, ఆర్.ఆబ్బాస్, శశి, ఎం .శ్రీహరి,మురళీకృష్ణ, రమణ, ఎస్ .సన్యాసిరావు, బి. ఏ నాయుడు, కిషోర్,కె.కె రెడ్డి ,పృధ్వీరాజ్, రాధ, వాసుదేవరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 2026 అనకాపల్లి బాలోత్సవం




జిల్లా ప్రథమ పిల్లల పండుగ కరపత్రములను ఆవిష్కరించి న అనకాపల్లి పోలీసు డి.ఎస్.పి.శ్రీమతి ఎమ్.శ్రావణి గారు..

**విశాఖ సమాచారం:** ఉదయం రోటరీ క్లబ్, రామాబాలానందసంఘం, మరియు జిల్లా సేవా, సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యసములో జిల్లాలో మొట్టమొదటిసారిగా జిల్లాలో గల అన్ని ప్రభుత్వ ప్రయివేట్ స్కూల్స్ లో గల 1000 మంది విద్యార్థులతో 35 రకాల పోటీలతో స్థానిక న్యూ కొలనీ ,రోటరీ క్లబ్ హాలులో ఘనముగా నిర్వహిస్తున్న 2026 అనకాపల్లి బాలోత్సవం జిల్లా ప్రథమ పిల్లల పండుగ కరపత్రముల ను కొత్తూరు పోలీసు డి.ఎస్.పి.కార్యాలయంలో మహిళా డి.ఎస్.పి.శ్రీమతి ఎమ్.శ్రావణి గారు ఆవిష్కరించారు. ఈ సందర్భముగా డి.ఎస్.పి.శ్రీమ తి ఎమ్.శ్రావణి గారు మాట్లాడుతూ జిల్లాలో మొట్ట మొదటి సారిగా జిల్లాలో గల అన్ని స్కూల్స్ విద్యార్థిని, విద్యార్థుల తో సుమారు 1000 మంది 32 రకాల అనేక సాంస్కృతిక పోటీలను నిర్వహించి విద్యా ర్థులలో గల సృజనాత్మకలను వెలికితీసి వారిని ప్రోత్సహించాలన్న ఆశయ స్ఫూర్తితో ఇంత టి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినందించదగ్గ విషయమని ఈ కార్యక్రమములో స్కూల్ విద్యార్థులు ఉత్సాహముగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ అనకాపల్లి 2026 బాలోత్సవం ప్రోగ్రామ్ చైర్మన్ , సిద్దార్థ సోషల్ సర్వీస్& కల్చరల్ అసోసియేషన్, అధ్యక్షులు బల్లానాగభూషణము మాట్లాడుతూ ఈ అనకాపల్లి జిల్లా బాలోత్సవము 2026 కార్యక్రమము పట్టణ న్యూ కోలనీ, రోటరీ క్లబ్ హాలులో మార్చి 6 మరియు 7 వ తేదీలలో ఉదయం 9 గంటలనుండి, సాయంత్రం 5 గంటలవరకు జరుగుతాయని ఈ కార్యక్రమములో జిల్లాలో గల అన్ని స్కూల్స్ లలో గల 1 నుండి 10 వ తరగతి వరకు చదువు తున్న విద్యార్థులందరు పాల్గొన వచ్చునని ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రశంసాపత్రం లతో బాటు బహుమతులనుముఖ్య అతిధుల చేతులమీదు గా అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టరు శ్రీమతి కె.విజయ కృష్ణన్ గారు, మహిళా పోలీసు డి.ఎస్.పి.శ్రీమతి ఎమ్.శ్రావణి గారు,జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ గిడ్డి అప్పారావునాయుడు గారు, జోనల్ కమీషనర్ శ్రీ కె.చక్రవర్తి గార్లు పాల్గొంటారని బల్లానాగభూషణము తెలియజేశారు.ఈ కరపత్రముల ఆవిష్కరణ కార్యక్రమంలో కార్యక్రమ ప్రోగ్రామ్ చైర్మన్ సిద్దార్థ సోషల్ సర్వీస్& కల్చరల్ అసోసియేషన్, అధ్యక్షులు బల్లానాగభూషణ ము, కార్యక్రమ ప్రధాన కార్యదర్శి బొప్పే ఉమామహేశ్వర రావు, జనవిజ్ఞానవేదిక అధ్యక్షులు కడిమిశెట్టి త్రిమూర్తులు, డి.ఎస్.పి.కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నైటింగేల్ అఫ్ ఇండియా సరోజినీ నాయుడు వర్ధంతి



**విశాఖ సమాచారం :ప్రతినిధుల (శివ కృష్ణ ) తాళ్లపూడి** : నైటింగేల్ అఫ్ ఇండియా సరోజినీ నాయుడు వర్ధంతిని పురస్కరించుకుని తాళ్లపూడి లోని శ్రీ విజేత హై స్కూల్ నందు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ ఆధ్వర్యంలో విద్యార్థులు సరోజినీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో అయన విద్యార్థులకు సరోజినీ నాయుడు జీవిత విశేషాలను వివరించారు. భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా, స్వాతంత్ర్య భారతదేశంలో తొలి మహిళా గవర్నర్ గా విశేష సేవలు అందించారాని తెలిపారు. కార్యక్రమం లో పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత కోకిల సరోజినీ నాయుడు వర్ధంతి



**తాళ్లపూడి విశాఖ సమాచారం :ప్రతినిధి( శివకృష్ణ) :** పైడిమెట్ట, మార్చి 2: మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల పైడిమెట్ట నందు సోమవారం భారత కోకిల సరోజిని నాయుడు వర్ధంతి నిర్వహించబడినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు నాయుడు చిత్ర పటం వద్ద నివాళులు. ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు సరోజిని గురించి వివరించారు. సరోజిని నాయుడు స్వాతంత్ర్య సమర యోధురాలు. కవయిత్రి. అఖిల భారత కాంగ్రెస్ మహా సభలకు తొలి మహిళా అధ్యక్షురాలు. స్వతంత్ర భారతదేశంలో తొలి మహిళా గవర్నర్ కూడా. జన్మస్థలం హైద్రాబాద్. ఈమె తండ్రి 8 భాషల్లో పండితుడు. తల్లి రచయిత్రి. సరోజిని చిన్నతనం నుండే బెంగాలీలో కావ్యాలు, కథలు రాసేది. కార్యదీక్ష, పట్టుదల, విద్యపై తిరుగులేని సదభిప్రాయం చిన్ననాటినుండే అలవడ్డాయి. కులం, మతం అనే మూఢ విశ్వాసాలకు ఆమె వ్యతిరేకంగా ఉండేది. కులాంతర వివాహం చేసుకుంది. వివాహమై, బిడ్డలు పుట్టినప్పటికీ స్వాతంత్ర్యం కోసం పోరాటంలో దిగింది. రాజకీయ రంగ ప్రవేశం చేసి మహిళాభివృద్ధికి, మహిళా విద్యకు పాటుపడింది. ఎంతటి కఠినమైన విషయాన్నయినా హృదయాలకు హత్తుకొనేలా గంభీర ఉపన్యాసాలు ఇచ్చేది. దేశమంతా తిరిగి దేశభక్తిని రేకెత్తించేది. దేశమంతా తిరగడం వల్ల ఆరోగ్యం పాడయ్యింది. గుండె వైద్యం కోసం లండన్ వెళ్లి చికిత్స పొందుతున్న సమయంలో భారతదేశంలో జనరల్ డయ్యర్ జలియన్ వాలా బాగ్ లో లక్షలాదిమంది భారతీయులను కాల్చి చంపిన విషయం తెలిసి భారతదేశం వచ్చి శాసన ధిక్కారం చేసింది. ఆడపులిలా గర్జించింది. గాంధీజీ జైలుకు వెళ్లినప్పుడు ఉద్యమానికి నాయకత్వం వహించింది. ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా ఉద్యమాన్ని తీవ్రం చేసింది. 1942లో అరెస్ట్ కాబడి 1945 వరకు కఠిన దుర్భర కారాగార శిక్ష అనుభవించింది. అనారోగ్య కారణంగా విడుదల అయ్యింది. స్వాతంత్ర్యం తర్వాత ఉత్తర ప్రదేశ్ గవర్నర్ గా పనిచేసింది. 1949 మార్చి 2న లక్నోలో కన్ను మూసింది. ఆమె సేవలు అమోఘం అని అన్నారు. ఈమెకు భారత కోకిల అని బిరుదు అని చెప్పారు ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయుడు ధర్మాన రాము, విద్యార్థులు ఉన్నారు.

# బాల్యం కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు దాతలు సహకరించండి



**విశాఖపట్నం విశాఖ సమాచారం** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహించబడుతున్న 30 బాల్యం కేంద్రాలలో 2025 – 26 విద్యా సంవత్సరం గాను అవసరమయ్యే మౌలిక సదుపాయాల అందించిన దాతలకు జీవీఎంసీ బాల్యం విద్యా కేంద్రాల చిన్నారులు ద్వారా దాతలకు కృతజ్ఞతా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల్యం విద్యా కేంద్రాలకు ప్రధాన దాతృ సంస్థ వీ/o స్టీల్ సిటీ సెక్యూరిటీ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కె.సత్యనారాయణ, మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ కుమార్ ఆర్య లకు, జీవీఎంసీ బాల్యం మాజీ ప్రాజెక్టు ఆఫీసర్ కాపుగంటి విజయకుమార్ కు, జీవీఎంసీ కమిషనర్ కమిషనర్ కేతన్ గార్గ్ లకు చిన్నారులు కృతజ్ఞతలుగా గులాబీ మొక్కలు ,"్త్రుఅని ఎశీబ ంఱతీ స్మారక చిహ్నాలను అందించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ ఎ్త్రుఅనం +అజఱఅన్త్ర శ్రీవ్వతీ ద్వారా సి ఎస్ ఆర్ పరిధిలో బాల్యం విద్యా కేంద్రాలకు వివిధ సంస్థలు అందిస్తున్న మద్దతు పేద, నిరుపేద చిన్నారుల భవిష్యత్తు నిర్మాణానికి దోహదపడుతుందని తెలిపారు.

విశాఖ సమాచారమ్
మంగళవారం 3-3-2026

# కథలు మౌనంగా మాట్లాడే అక్షరాలు..

"కథలు విన్న పిల్లలు కలలు కంటారు– కథలు రాసిన పిల్లలు కలలు నిజం చేస్తారు" అనంతసాగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు రాసిన ఈ కథల సంకలనం నన్ను మిక్కిలి ఆనందానికి, గర్వానికి గురిచేసింది. చిన్న వయసులోనే ఈ పిల్లలు తమ మేధస్సుతో, ఊహ శక్తితో, తమకు ఎదురైన అనుభవాలతో, సమాజంలోని స్ఫూర్తిదాయక సంఘటనలతో కథలు సృష్టించడం నిజంగా మనసుకు హత్తుకుంది.

ప్రతి కథలోనూ ప్రత్యేకత..

ఈ కథల్లో ప్రతి దానిలోను ఒక ప్రత్యేకత ఉంది.'మార్పు కోసం' అనే కథలో సమాజంలో ఉన్న మద్యం రుగ్మత గురించి తెలుపుతుంది. "ఎవరి టాలెంట్ వారిదే" అనే కథ నేటి పోటీ ప్రపంచంలో అందరూ ఒకే రకంగా చదవలేరు, ప్రతి ఒక్కరిలో ఒక్కోప్రతిభ ఉంటుంది అని తెలియజేస్తుంది. "ఉపాయం" అనే కథలో మనకు ప్రమాదాలు ఎదురైనప్పుడు తెలివితో ఎలా తప్పించుకోవాలో తెలియజేస్తుంది. "తల్లి ప్రేమ"అనే కథలో చావుకు సిద్ధమై జన్మనిచ్చిన అమ్మ జీవితాంతం తన పిల్లలను ప్రాణాలకు తెగించి ఎలా కాపాడుకుంటుందో తెలియజేస్తుంది." ఏనుగు మాట వినాలి "అనే కథలో మంచి మాటలు ఎవరు చెప్పినా వినాలి అనే విషయాన్ని తెలియజేస్తుంది. అలాగే కొన్ని కథలు నైతిక విలువలు పెంచేవిగా ఉండగా, మరికొన్ని కథలు సమాజాన్ని ఆలోచింపజేస్తాయి. విద్యార్థులు తమ చిన్న కన్నుల ద్వారా ప్రపంచాన్ని ఎలా చూస్తున్నారో ఈ కథలు మనకు తెలియజేస్తాయి. బతుకు పాఠాన్ని ఇచ్చే కథలు భావోద్వేగాన్ని కలిగించే కథలు, భవిష్యత్తుకు ఆశలు కలిగించే కథలు ఇలా ఎన్నో రకాల భావాల మేలవింపు ఈ కథల సంకలనం.

పిల్లల భవిష్యత్తుకు వెలుగు..

మన దేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ గారు అన్నట్లు" పిల్లల కలలకు రూపం ఇవ్వడం ఒక ఉపాధ్యాయుని చేతిలో ఉన్న గొప్ప శక్తి "మా పాఠశాలలో పిల్లల కలలకి, కథల రూపం ఇచ్చిన మా హిందీ ఉపాధ్యాయులు దుర్గయ్య సార్ పిల్లలు కథలు రాయడం వెనక ఉన్న ప్రేరణాత్మక శక్తి. వారిని ప్రస్తావించకుండా నా అభిప్రాయాన్ని ముగించలేను. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారిని రచన దిశగా ప్రోత్సహించిన ఆయన త్యాగం, నిబద్ధత అభినందనీయం. ఒక ఉపాధ్యాయుడిగా ఆయన చూపిన దారి పిల్లల భవిష్యత్తుకు వెలుగుగా నిలుస్తుంది. ఈ కథలు చదువుతున్నప్పుడు మనకు స్పష్టంగా అర్థమవుతుంది– ఈ పిల్లలు భవిష్యత్తులో రచయితలు మంచి ఆలోచనకర్తలు అవుతారని. ఈ ప్రయత్నం వారికి ఒక మంచి ఆత్మవిశ్వాసాన్ని, సృజనాత్మకతను అందించడమే కాదు, వారి జీవితం మొత్తం మారేలా చేయగల ఒక గొప్ప తొలి మెట్టు కూడా. ఈ పుస్తకాన్ని ముద్రించడం ద్వారా విద్యార్థుల రచనలకు సమాజం గుర్తింపు ఇవ్వడం జరుగుతుంది.

ఎందరికో ప్రేరణగా నిలవాలి..

ఇది ఒక చిన్న గ్రామంలో ఉన్న పాఠశాలకే కాకుండా మొత్తం ప్రభుత్వ విద్యా వ్యవస్థకు కూడా ఒక స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ కథల సంకలనానికి భాగస్వాములైన విద్యార్థులందరికీ, దుర్గయ్య సార్‌కి, పాఠశాల ప్రధానోపాధ్యాయులకి ,పాఠశాల ఉపాధ్యాయ బృందానికి, ఈ పుస్తకాన్ని వెలుగులోకి తీసుకురావడానికి సహకరించిన దాతలకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఈ కథల సంపుటి మరెన్నో పాఠశాలల్లో పిల్లలకు ప్రేరణగా నిలవాలని ఆశిస్తున్నాను.

# వందేమాతరం – స్వాతంత్ర్య స్ఫూర్తి నుండి జాతి గర్వం వరకు..

ఆనాది నుండి మాతృదేవోభవ అంటూ అమ్మలోని గొప్పతనాన్ని యావత్ ప్రపంచానికి తెలియజేసిన సంస్కృతి మనది. ఆటలోనైనా.. అంతరిక్ష ప్రయోగాలలోనైనా.. రాజకీయంలోనైనా... ఏ రంగంలో–నైనా... అంతర్జాతీయ స్థాయిలో మన దేశం గెలిచినప్పుడు ప్రతీ భారతీయుడి హృదయ విజయ గీతం వందేమాతరం అవుతుంది. అపరిమిత ఆనందంతో మనసంతా ఉప్పొంగిపోతుంది. ఎన్నో తరాలు మారాయి. ఎన్నో తత్వాలు ఆవిర్భవించాయి. కాలం గుండెలో 15 దశాబ్దాలు గడిచిపోయాయి. అయినప్పటికీ... నేటికీ.. వందేమాతరం మన జాతి ఐక్యతా నినాదం.

వందేమాతరం మన అస్తిత్వపు సంకేతం. ఆనాటి స్వాతంత్ర్య సంగ్రామంలోనైనా... నేడు వికసిత భారతంలోనైనా వందేమాతరం మనకు జీవనోదయం..! సత్యోదయం..!

**దేశవ్యాప్తంగా వందేమాతరం ఆలాపన**

మనమంతా బ్రిటిష్ వలస పాలనలో ఉన్న కాలంలో "గాడ్ సేవ్ ద కింగ్" భారత జాతీయ గేయంగా ప్రకటించాలని అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం అడుగులు వేసింది. ఆ సందర్భంలో ప్రముఖ బెంగాలీ రచయిత, ఆధునిక సాహితీ సామ్రాట్‌గా పేరుపొందిన బంకిమ్ చంద్ర ఛటోపాధ్యాయ మాతృభూమిని స్తుతిస్తూ, నమస్కరిస్తూ, మాతృమూర్తితో పోలుస్తూ, ప్రతి అక్షరంలో దేశభక్తిని నింపుతూ రెండు పాదాలతో వందేమాతరం గేయాన్ని 1875 నవంబర్ 7న బెంగాలీలో రచించారు. వందేమాతర గేయానికి ప్రస్తుతం 150 ఏళ్లు. ఈ సందర్భంగా వందే మాతరం వేడుకలను దేశవ్యాప్తంగా విభిన్న కార్యక్రమాలతో పాటు, 150 ప్రముఖ స్థలాల్లో, 150 మంది గాయకుల సమక్షంలో భారత ప్రభుత్వం ఘనంగా నిర్వహించనుంది. నవంబర్ 7న ఉదయం 10 గంటలకు వందేమాతరం అన్ని విద్యాసంస్థల్లో సామూహికంగా ఆలపించనున్నారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, ఉపన్యాస, దేశభక్తి పాటల పోటీల వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**వివక్షకు వ్యతిరేకంగా పుట్టిన గేయం**

బ్రిటిష్ ప్రభుత్వం కింద డిప్యూటీ మెజిస్ట్రేట్‌గా విధులు నిర్వహిస్తున్న బంకించంద్ర... ఓ సందర్భంలో వివక్షకు లోనవుతాడు. నాలాంటి వ్యక్తికే ఇన్ని అవమానాలు జరిగితే సామాన్య భారతీయుడి పరిస్థితి ఏంటనే ఆవేదనతో, ఆలోచనతో, బలమైన దేశభక్తి సంకల్పంతో రాసిన, బ్రిటిష్ సామ్రాజ్యంపై సమర శంఖం పూరించిన వజ్రాయుధం వందేమాతరం. 1777లో బ్రిటిష్ వాళ్ల పైన పోరాడిన సన్యాసుల జీవితాల గురించి రాసిన 'ఆనంద మఠ్' నవలలో వందేమాతర గీతాన్ని ఆరు పాదాలతో ఉపయోగించారు. ఆ నవల విశేష పాఠకాదరణ పొందినప్పటికీ, వందేమాతరం కవిత పెద్దగా ఆదరణకు నోచుకోలేదు. ఈ గేయంలోని స్ఫూర్తిని, రచనలోని తాత్వికతని అర్థం చేసుకున్న రవీంద్రనాథ్ ఠాగూర్ 1896లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ఈ గీతాన్ని పఠించడంతో అప్పటి నుంచి వందేమాతరం ఉదయించడం మొదలెట్టింది.

**దేశభక్తికి, జాతి స్ఫూర్తికి ఇది పునాది..**

'వందేమాతరం గీతం ఒక మంత్రంలా ఉంది. ఇది స్వార్థం లేకుండా, జీవితాన్ని దేశభక్తితో అర్పించిన బంకించంద్ర అద్భుత రచన. దేశభక్తి భావాలకు, జాతి స్ఫూర్తికి ఇది పునాదిగా నిలిచింది' అంటారు అరవింద యోగి. బ్రిటిష్ వారు విభజించు– పాలించు వ్యూహంతో హిందువుల–ముస్లింల ఐక్యత దెబ్బ తీయాలనుకున్నారు. 1905 బెంగాల్ విభజన సందర్భంలో వందేమాతరం మన జాతి ఐక్యతకు ప్రతిబింబంగా నిలిచింది. ఓ విప్లవ గీతంగా, సమర నినాదంగా, నిరసన గీతమై 'వందేమాతరం' బ్రిటిష్ వాళ్లపై యుద్ధం చేసింది. యావత్ భారత జాతిలో స్వాతంత్ర స్ఫూర్తిని రగిలించింది. అప్పటినుంచీ... స్వాతంత్ర సంగ్రామంలో జరిగిన ప్రతీ కార్యక్రమంలో, ఉద్యమంలో కుల మతాలకతీతంగా ప్రజలంతా వందేమాతరం ఆలపిస్తూ, మనలోని బలమైన స్వాతంత్ర కాంక్షను తెలియజేశారు. అన్ని భాషల్లో వందేమాతరంను అనువదించి కరపత్రాలుగా మార్చారు. స్వాతంత్ర పోరాట యోధులు వందేమాతరాన్ని జైలు జీవితాల్లో కూడా ఆలపించి తమ ధైర్యాన్ని ప్రదర్శించారు. చివరికి బ్రిటిష్ ప్రభుత్వం వందేమాతర గీతాలాపనను నిషేధించింది.

**జాతీయ గీతంతో సమాన స్థాయి**

వందేమాతరాన్ని జాతీయగీతంగా ప్రకటించాలనే ఉద్దేశం కాంగ్రెస్‌కు ఉన్నప్పటికీ... అప్పట్లో కొందరు ముస్లిం నేతల నుంచి అభ్యంతరాలు



వచ్చాయి. అయితే పాటలోని మొదటి రెండు పాదాలు ఏ మతానికి వ్యతిరేకం కాదని స్వయంగా రవీంద్రనాథ్ ఠాగూర్ స్పష్టం చేశారు. 1947 స్వాతంత్ర గాలులు ప్రతి భారతీయుడి శ్వాసగా మారిన సందర్భంలో మన విజయ గీతంగా ఆకాశవాణిలో వందేమాతరం వినిపించింది. 1950 రాజ్యాంగ పరిషత్ సమావేశంలో వందేమాతరం గేయానికి సముచిత స్థానం ఇస్తూ, రవీంద్రుడి జనగణమన జాతీయ గీతంతో సమాన స్థాయి హోదాను కల్పించారు.

**అంతర్జాతీయంగా వందేమాతరానికి రెండో స్థానం**

2002లో బీబీసీ వరల్డ్ సర్వీస్ అన్ని కాలాలలోనూ అత్యంత ప్రసిద్ధి చెందిన పది పాటలలో అంతర్జాతీయ స్థాయిలో వందేమాతరం రెండవ స్థానాన్ని పొందింది. మహాత్మా గాంధీ వందేమాతరాన్ని దేశాభిమానం, జాతి ఐక్యతకు ప్రేరణగా ఉన్న అద్భుత గీతం అని భావించారు. ఈ పాటలోని భావాలను తను స్వాధీనం చేసుకుని స్వాతంత్ర్య సంగ్రామంలో అహింసా మార్గాన్ని కొనసాగించారు. ప్రజలలో జాతి పట్ల ప్రేమ, ఉత్తేజాన్ని, చైతన్యాన్ని కలిగించారు. వందేమాతరం సుజలాం సుఫలాం అన్న ఈ రెండు పాదాల గేయం.. ప్రతి భారతీయుడి గుండె గోళంలో జాతీయ జెండాను ఎగరేస్తూ.... సగర్వంగా ఇంకా కొన్ని శతాబ్దాల పాటు మన రక్తనాళాల్లో ప్రవహిస్తూనే ఉంటుంది.

**-ఫిజిక్స్ అరుణ్ కుమార్**

# చారిత్రక మెగా నవల.. కడపటి యుద్ధం

చరిత్ర వర్తమానం కాదుకదా. వర్తమానానికి అది ఒక ఊతం. చరిత్ర ఒక వారసత్వం. ఆ కాలం ఎట్లుండేది, మనుషులు ఎట్లా బతికేవాళ్లు, వారి జీవన విధానం ఎట్టిది, స్త్రీ పురుష సంబంధాలు ఎట్లావుండేవి, పరిపాలన ఎట్టివిధాన కొనసాగేది.. తెలుసుకోవాలనే కుతూహలం ఆలోచనాపరులు అందరికీ వుంటుంది.

అట్టి చరిత్రను, అన్ని కాలాలను మన అందరికీ ఎంతో ఇష్టమైన ఒక ఎమోషన్‌గా, ఒక ప్యాషన్‌గా నిలిచిన హంపీ కాలం ఎట్లావుండేది నాటి కాలమాన పరిస్థితులు ఏ తీరున కొనసాగినవి, నాటి సకల జనుల జీవన సరళి, పోరాట పటిమ, కులం, మతం, రసికత్వం, యుద్ధతంత్రం ఏలాగున ఉండేవో తెలియజెప్పటానికి బండి నారాయణస్వామి కడపటి యుద్ధం అనే ఒక మెగా నవలను రాసినాడు. అందుకు నాటి కాలాన్ని అనేక పుస్తకాలు, శాసనాలు, సాహిత్యగ్రంథాలను చరిత్ర పరిశోధనా పత్రాలను పరిశోధించినాడు.

విజయనగర వీధుల్లోకి నడిపించే కథ

ఏదిక్కునో ఒక దిక్కున బిక్కుబిక్కుమంటూ బతుకులీడ్చుకొస్తున్న అధోజగత్ సహోదరుల గాథలన్నీ లోతుగా పరిశీలిస్తూ, స్వామి వారివద్దనే వుండి, నేరుగా గమనిస్తూ వారిలో ఒకడై గాఢమైన అధ్యయనంతో మనల్ని విజయనగర వీధుల్లో తిప్పుతున్నట్లుగానే వుంది. చదువరి చిటికెన వేలు పట్టుకుని, ఆ వేశ్యావాటికలు, పూతోటలు, రాజమందిరాలు, శయనాగారాలు, దేవాలయ శిల్పాలు, ద్వంద్వయుద్ధాలు, సమస్తం కనులారా చూపించినట్లుగా నవల అల్లిన పోటుగాడు ఈ నవలా రచయిత.

మత గ్రంథాలు చండశాసనాలై ఏలితే?

అళియరామరాయలు, గోలుకొండ సుల్తాను సోదరుడు అయిన ఇబ్రహీమును దుర్గాధిపతిగా నియమించి, విజయనగరంలో ఆశ్రయమిచ్చినా, మతం కోసం అళియరామరాయలపై జిహాద్ ప్రకటించటం, విగ్రహారాధనను ద్వేషించే ఆ మనస్తత్వం, చరిత్ర ఇట్లా నడిచిందా.. అని తెలుసుకుని అబ్బురపడతాం. హిందూమతం, మనుధర్మం, బైబిల్, ఖురాన్.. ఏవీ మార్పులు చెందకుండా ఎన్నడో రాసిన కాలంనుండి చండశాసనాలుగా మనుషుల్ని ఏలుతుండటం ఎంతటి విపత్కరం? అన్ని మతాలూ మంచి చెబుతున్నట్లే, ఒక మతాన్ని మరొక మతం తుడిచిపెట్టేయాలనే యుద్ధాలు నిశ్శబ్దపు మత మార్పిడులు, చరిత్రలో కొల్లలు కదా. స్వామి ఈ పరివేదనతో కులం, మతం సమాజాన్ని ఎట్లా విధ్వంసం చేస్తూవస్తున్నారని ఎరుకతో హంపీ రాజ్యాన్ని మచ్చుకు ఎన్నుకుని, చెప్పవలసిన సత్యాలను పటిష్టంగా చెప్పిగలిగినాడు. మతాన్ని కాదంటాము కానీ మతాన్ని సమాజం పుట్టినప్పటినుండి నమ్ముకున్న జనం వున్నారుకదా. వారికీ కొన్ని హక్కులు, దేవాలయాలకు సంబంధించి వున్నాయికదా, ఉండాలి కదా! వారిని, వాటికి దూరంచేసిన దుర్మార్గాన్ని, మత వైషమ్యాన్ని స్వామి పసిగట్టి, మతసామరస్యం కోసం, జనం మేలుకొలుపు కోసం రాసినదే ఈ అపురూపమైన కడపటి యుద్ధం.


మతం ఆనాడే ఇంత ద్వేషాన్ని కూరిందా?

హంపి శప్తప్రాకారాలతో పరిఢవిల్లి, ఒక్కొక్క ప్రాకారంలో, ఒక్కో సామాజిక జీవితాన్ని వెల్లివిరిసేటట్లు చేసిన కాలం అది. అళియ రామరాయలు పాలిస్తున్న రోజులు అవి. కృష్ణదేవరాయల గురించి, భువనవిజయం గురించి, హంపీ వీధుల వైభవం గురించి చాలానే వినివున్నాము. రక్కసితంగడి యుద్ధం తర్వాత హంపీ సర్వనాశనం అయిందా ఆ తరువాత ఏమి జరిగింది ఎలావుంది నాటి పరిస్థితి.. ఈ కోణంలో కథను ఎత్తుకోవడటంలోనే ఔచిత్యం వుంది. ముగ్గురు పాదుషాలు విజయనగరాన్ని దెబ్బతీయటానికి వ్యూహాలు పన్నుతున్న కాలం అది. అహ్మద్ నగర్, గోలుకొండ, బీజాపూర్ సుల్తానులు ఒక్కటై హంపీని ముట్టడించి, విజయనగర సైన్యంలో వున్న ముస్లిం సైనికులను తమవైపు తిప్పుకుని యుద్ధంచేసిన కాలం అది. మతసామరస్యానికి పేరుబడిన దక్కను సంస్కృతిని తోసిపుచ్చి, ఎందుకు ఈ విపరీతానికి దారితీసింది మతం. అంతటి ద్వేషాన్ని ఎట్లా కూరింది మత ఆధిపత్యం, అంతటి బలమైన కోరిక ఎట్లా అయింది ఇస్లాం ఆధిపత్యాన్ని ప్రతిష్ఠాపన చేయాలనుకోవటం ఎంతటి పరిస్థితికి దారితీసింది.

హిందువులు, ముస్లింలు కలిసి తిరిగిన కాలం..

హిందువుల పండగల్లో ముస్లిములు, ముస్లిముల పండగల్లో హిందువులు అలాయిబలాయిగా తిరిగిన కాలం ఏమయ్యింది ఏమవుతున్నది ఉత్తణ్ణ వైష్ణవ మతప్రతిష్ఠకు కంకణం కట్టుకున్న ధార్మికజీవి. పశువుల చర్మం వృత్తిగా, ఆధ్యాత్మిక జీవనం ప్రవృత్తిగా చెప్పులు కుట్టుకుంటూ బతుకు ఈడ్చుకొస్తున్న మాదిగ జాతి మనిషి. వైష్ణవాన్ని వ్యాప్తిచేయటానికి తన శక్తినంతా కూడదీసుకుని ఎందుకని శ్రమించవలసి వచ్చింది "ఇతని కొడుకు హంపణ్ణ అమలిన శృంగారాన్ని ఆరాధించిన వీరుడు. రతిక్రీడల్లోనూ, యుద్ధతంత్రాల్లోనూ ఆరితేరిన మహాశౌర్యవంతుడు". పరాక్రమశాలి. నిబద్ధుడు. రెహమాన్ శిష్యుడు. అతడి దగ్గర యుద్ధవిద్యలు నేర్చినవాడు. ఇతడు, యుద్ధంలో అంతా ముగిసిన తర్వాత తన నమ్మకాలకు భిన్నంగా తన తాత రామదాసు, తండ్రి ఉత్తణ్ణల వారసత్వాన్ని శ్రీరామచంద్రుడి విగ్రహాలను బహుజాగ్రత్తగా భద్రపరిచే వైనం నవలలో అత్యంత కీలకాంశం. అందుకు రెహమాన్ దోహదపడటం ఎంత ముచ్చట గొలుపుతుందో!

విషాదాంతమైన అజరామర ప్రేమ..




లక్ష్మీపతి శెట్టి, రాఘవయ్య శెట్టి పాత్రల ద్వారా నాటి సామాజిక జీవితాన్ని కళ్లముందు పరుస్తున్నాడు స్వామి. వ్యాపారంలో ఆరితేరిన వీరుడు ఎంత విచ్చలవిడి అనుభవజ్ఞులో చదివి ఆశ్చర్యపోతాము. నవలలో శ్రీనివాసులు రెడ్డి, అలిమేలు ప్రేమ అజరామరం. బోయ కులస్థుడైన నల్లజ్జ పాత్ర విశిష్ఠమైనది. అన్ని మానవలక్షణాలూ కలిగిన జీవి అతగాడు. ఆ కాలపు వేశ్యావాటికల తీరు, నాటి రసికత్వం, అలనాటి స్త్రీపురుషుల వ్యక్తిత్వాలు ఎంత యదార్థంగా వున్నాయంటే స్వామి ఏమైనా ఆకాలంలో అక్కడ వుండి, స్వయంగా అందులో పాలుపంచుకుని అక్షరబద్ధం చేసినాడా.. అన్నట్లుగా. అసలు గోలుకొండ సుల్తాను పెళ్లిచేసుకున్నదే ఒక ధనిక వేశ్య కూతురిని. ఆ తరువాత తన రాజధానిగా భాగీరథి పేరునే పెట్టుకున్నాడు. ఇంతటి విశాలత్వం మత చిచ్చుతో ఎట్లా రగిలిపోయిందో ఊహిస్తేనే గగుర్పాటుకు లోనవుతాం.

కడపటి యుద్ధంలో లేనిదేమిటి?

నాటి రాజ్యంలో గోవా నుండి దిగుమతి అయిన గుర్రాలతోపాటు సుఖవ్యాధులు పరివ్యాప్తి కావడం, వాటి నివారణ కోసం మేక పెంటికలలో ఔషధ శిలలు, పంది చెవి నుంచి తీసిన రక్తాన్ని నశ్యంలోకి మార్చే సంగతులు చదువుతుంటే మనకు తెలిసిన స్వామియేనా ఇంతలోతుగా అధ్యయనం చేసి రాసినది అని ఆశ్చర్యంలో ఉక్కిరిబిక్కిరి అవుతాము. రతి రహస్యాలు కూడా గుంభనంగా తెలియజేస్తూ ఔరా బండి నారాయణస్వామీ..అనిపించుకోవటమేకాదు, నాటి సామాజిక జీవన సమస్తాన్నీ ఔపశనపట్టి రాయడమే కాకుండా కులం, మతం, నమ్మకాలు, వారసత్వాలు, సంప్రదాయాలు, మతమార్పిడులు, జీవితపు ఎత్తుపల్లాలు, వైష్ణవతత్వపు శిఖరాలు అన్నిటినీ అమోఘంగా చిత్రీకరించిన నవల ఇది. ఇంతమాత్రమేనా అప్పటి యుద్ధవాతావరణం, రణతంత్రజ్ఞత, మల్లయుద్ధాలు, స్వామి ఏమన్నా అక్కడ ఒక సైనికుడిగా ఉద్యోగం వెలగబెట్టి రాసినాడా అన్నట్లుగా వుంది ఈ రచనా చమత్కృతి.

# క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన పెంచుకుందాం

ప్రతి సంవత్సరం నవంబర్ 7న "జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని (నేషనల్ క్యాన్సర్ అవేర్నెస్ డే)"ను 2014 నుంచి జరుపుకుంటున్నారు. క్యాన్సర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, నివారణ చర్యలు మరియు ముందస్తుగా గుర్తించడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం.

శరీరంలోని ఏదైనా ఒక అవయవ భాగంలో కణజాలం అపరిమితంగా, నియంత్రణ లేకుండా పెరగడం, ఇతర కణజాలాలకు వ్యాపించడం కారణంగా ఆయా భాగాల్లో గడ్డలు ఏర్పడడాన్ని క్యాన్సర్ వ్యాధిగా చెప్పవచ్చు. అతి ప్రమా దకర, ప్రాణాంతక క్యానర్కు సరైన చికిత్స లేదు. తొలి దశలో గుర్తించడం వలన చికిత్సతో నయం చేయవచ్చు. క్యాన్సర్ రాకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే మన చేతుల్లో ఉందని గమనించాలి. క్యాన్సర్ పట్ల పూర్తి అవగాహన, తీసుకోవలసిన జాగ్రత్తలు, చికిత్సా మార్గాలు, తొలి దశలో గుర్తించడం లాంటి పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని వాటిని గుర్తించడం ద్వారా చికిత్స అందించడం జరుగుతుంది. క్యాన్సర్ వ్యాధికి చాలా మందిలో ఎలాంటి ముందస్తు లక్షణాలు కనిపించని కారణంగా తొలి దశలో గుర్తించడం కొంచెం కష్టంగా మారింది. కాబట్టి ఇప్పుడు కొన్ని లక్షణాల గురించి తెలుసుకుందాం.

**కేన్సరు వ్యాధి సప్త సూచికలు:**


1. మానని పుండు
2. అసహజ రక్తస్రావం
3. తగ్గని దగ్గు, బొంగురు గొంతు
4. దీర్ఘకాలిక అజీర్తి, మ్రింగుట కష్టం
5. రొమ్ములో కాయగాని, మరెక్కడైనా కాయ లేదా కంతి
6. మల విసర్జనములో మార్పులు
7. పుట్టుమచ్చల్లో మార్పులు

వందకు పైగా క్యాన్సర్ రకాలున్నాయి. మన దేశంలో ప్రతి రోజు వేలాది మంది క్యాన్సర్ బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారు. పురుషుల్లో ఊపిరి తిత్తుల క్యాన్సర్, మహిళల్లో గర్భాశయ మరియు రొమ్ము క్యాన్సర్లు అధికంగా నమోదు అవుతూ ప్రాణాంతకంగా మారుతున్నాయి. భారతీయుల్లో ప్రతి10మందిలో ఒక్కరికి జీవితకాలంలో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, చనిపోయిన ప్రతి 15 మందిలో ఒక్కరు క్యాన్యర్ వ్యాధితో మరణిస్తున్నారని తెలుస్తున్నది. భారతదేశంలో, ఏ సమయంలోనైనా 20 నుండి 25 లక్షల మంది క్యాన్సర్ రోగులు ఉంటారని అంచనా వేయబడింది, ప్రతి సంవత్సరం దాదాపు 7 లక్షల కొత్త కేసులు నమోదవుతున్నాయి. కొత్త క్యాన్సర్ కేసు నిర్ధారణ అయినప్పుడు, వారిలో మూడింట రెండు వంతుల మందికి ఇప్పటికే నయం చేయలేని దశ ఉంది. ఈ క్యాన్సర్ రోగులలో 60% కంటే ఎక్కువ మంది 35 మరియు 65 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు. పెరుగుతున్న ఆయుర్దాయం మరియు పురోగతితో వచ్చే జీవనశైలి మారుతున్నందున ఇప్పుడు ఉన్న దానికంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ క్యాన్సర్ కేసులు ఉంటాయి. పొగాకు ఉత్ప త్తుల దురలవాట్లతో నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు కావడంతో పాటు భారతీయ మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు అధికంగా కనిపిస్తున్నాయి. వీటికి కోడు ఆల్కహాల్, మాదకద్రవ్యాలు, ఆహారలేమి, పోషకాహారలోపం, కాలుష్యం లాంటి కారణాలు కూడా క్యాన్సర్ కు ఆజ్యం పోస్తున్నాయి.

క్యాన్సర్ కొత్త కేసులకు అత్యంత తరచుగా కనిపించే కారణాలు:

- రొమ్ము క్యాన్సర్ (22.6 లక్షల కేసులు)
- ఊపిరితిత్తుల క్యాన్సర్ (22.1 లక్షల కేసులు)

# ఫైబర్ ఆప్టిక్స్‌తోనే క్వాంటమ్ కమ్యూనికేషన్



క్వాంటమ్ కమ్యూనికేషన్ విషయంలో పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐయూసీఏఏ) శాస్త్రవేత్తలు గొప్ప పురోగతి సాధించారు. సంప్రదాయ టెలికం ఆప్టికల్ ఫైబర్స్‌ను అత్యంత స్థిరమైన క్వాంటమ్ కమ్యూనికేషన్ ఛానెళ్లుగా మార్చగల వినూత్న పరిజ్ఞానాన్ని రూపొందించారు. దీని పేరు ఫొటాన్‌సింక్. సెన్సర్లు, కంప్యూటర్లు, కమ్యూనికేషన్ వ్యవస్థల్లో క్వాంటమ్ నెట్‌వర్క్‌ను రూపొందించటానికిది తోడ్పడటం విశేషం. క్వాంటమ్ కమ్యూనికేషన్. సుదూరంగా ఉండే క్వాంటమ్ వ్యవస్థల మధ్య సమాచారాన్ని చేరవేసే దీనిపై ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు సాగుతున్నాయి. సూపర్‌పొజిషన్, ఎంటాంగిల్‌మెంట్ వంటి క్వాంటమ్ గుణాల సాయంతో ఫొటాన్లనే కాంతి రేణువుల ద్వారా సమాచారాన్ని ప్రసారం చేయటం దీని ప్రత్యేకత. ఇది సాకారమైతే సమాచార వ్యవస్థే సమూలంగా మారుతుంది. అతి వేగంగా, సురక్షితంగా డేటాను ప్రసారం చేయటం కీలకంగా మారిన ప్రస్తుత తరుణంలో ఇది తక్షణావసరంగా మారింది. ఈ నేపథ్యంలో ఐయూసీఏఏకు చెందిన ప్రొఫెసర్ శుభదీప్ డి. నేతృత్వంలోని పరిశోధకుల బృందం రూపొందించిన ఫొటాన్‌సింక్ కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. దీని ద్వారా భౌగోళికంగా వేర్వేరు చోట్ల ఉన్న ఫొటాన్లను అత్యంత కచ్చితత్వంతో సమ్మిళితం చేయొచ్చు. అంటే ఇది మామూలు ఆప్టికల్ ఫైబర్‌ను అత్యంత ప్రత్యేకమైన, అతి స్థిరమైన లింక్‌గా మారుస్తుందన్నమాట. ఫొటాన్లలో నిక్షిప్తమైన సమాచారాన్ని క్వాంటమ్ గుణాలకు ఎలాంటి భంగం కలగనీయకుండా, సుదూరాలకు కచ్చితంగా ప్రసారం చేయటానికి వీలు కల్పిస్తుంది.

**అదే పెద్ద సవాల్**

క్వాంటమ్ నెట్‌వర్క్‌ను రూపొందించటంలో ఎదురవుతున్న అతిపెద్ద సవాళ్లలో ఒకటి ప్రసార విధానం. క్వాంటమ్ సమాచారాన్ని ప్రసారం చేయటానికి వాడే ఫొటాన్ల దశలో యాదృచ్ఛిక, అనియంత్రిత హెచ్చుతగ్గులు (ఫేజ్ నాయిస్) తలెత్తుతుంటాయి. ప్రస్తుతం వాడుతున్న సంప్రదాయ ఆప్టికల్ ఫైబర్స్‌తో ఉష్ణోగ్రతల తేడాలు, కంపనాలు, భూకంపాలు, పర్యావరణ ప్రభావాల వంటివి వీటిని మరింత ఎక్కువ చేస్తుంటాయి. ఇవి క్వాంటమ్ సమాచార ప్రసారంలో కచ్చితత్వాన్ని తగ్గిస్తాయి. ఇక్కడే ఫొటాన్‌సింక్ ఆదుకుంటుంది. ఇది ఫేజ్ కొహెరెంట్ ఫైబర్ (పీసీఎఫ్) లింక్‌ను సృష్టించటం ద్వారా ఆప్టికల్ ఫైబర్ల ద్వారా ప్రయాణిస్తున్నప్పుడు కాంతి పౌనఃపున్యాన్ని, ఫొటాన్ దశను చాలా స్థిరంగా ఉండేలా చూస్తుంది.


**అత్యంత కచ్చితంగా**

సంప్రదాయ ఆప్టికల్ ఫైబర్లతో పోలిస్తే ఫొటాన్‌సింక్ 47.5 డెసిబెల్స్ వరకూ ఫేజ్ నాయిస్‌ను తగ్గించిందని పరిశోధకులు చెబుతున్నారు. ఫొటాన్ ఆధారిత డేటాను సుదూరాలకు కచ్చితంగా ప్రసారం చేయటానికిది వీలు కల్పిస్తుందని వివరిస్తున్నారు. ఈ పరిశోధన ఫలితాలు ప్రఖ్యాత ఇంటర్నేషనల్ జర్నల్ కమ్యూనికేషన్స్ ఫిజిక్స్‌లో ప్రచురితమయ్యాయి. ఫొటాన్‌సింక్‌కు ట్రేడ్‌మార్క్ కూడా లభించింది. దీన్ని ప్రత్యక్షంగా 3.3 కిలోమీటర్ల వరకూ ఆప్టికల్ ఫైబర్స్‌లో విజయవంతంగా పరీక్షించారు. అలాగే 71 కిలోమీటర్ల వరకూ విస్తరించిన ఫైబర్ పూల్స్‌లోనూ పరీక్షించారు. త్వరలో వెయ్యి కిలోమీటర్ల వరకూ పెంచాలని చూస్తున్నారు. అస్థిర ఫైబర్లతో పోలిస్తే ఫొటాన్‌సింక్ క్వాంటమ్ బిట్ ఎర్రర్ శాతాన్ని సుమారు 73 రెట్ల వరకూ తగ్గించినట్టు వెల్లడైంది. అంటే క్వాంటమ్ కమ్యూనికేషన్‌ను సురక్షితంగా సుదూరాలకు ప్రసారం చేయటం గణనీయంగా మెరగవుతుందన్నమాట.

**ఏంటీ ప్రయోజనం?**

ఫొటాన్లు గొప్ప సమాచార వాహకాలు. ఇవి సాధారణంగా ఫేజ్, పొలరైజేషన్, విద్యుదయస్కాంత మోడ్స్‌లో ఎన్‌కోడ్ అయ్యి డేటాను ప్రసారం చేస్తాయి. క్వాంటమ్ కమ్యూనికేషన్స్‌లో ఇవి క్యూబిట్స్‌గా పనిచేస్తాయి. సున్నితమైన క్వాంటమ్ స్థితులను నమ్మకంగా ఫైబర్‌లో ఒక చివరి నుంచి మరో చివరకు ప్రసారం చేస్తాయి. అవి అక్కడ క్వాంటమ్ మెజర్‌మెంట్ పద్ధతుల సాయంతో డీకోడ్ అవుతాయి. ఫొటాన్‌సింక్‌తో ఆప్టికల్ ఫైబర్ ఆధారిత క్వాంటమ్ కమ్యూనికేషన్, సుదూర ఎంటాంగిల్‌మెంట్‌ను మెరుగుపరచొచ్చు. ఫలితంగా క్వాంటమ్ ఇంటర్నెట్ సుసాధ్యమవుతుంది. చాలా దూరాల్లో ఉన్న అణుగడియారాలను అత్యంత కచ్చితంగా పోల్చి చూడొచ్చు. సెన్సర్లు, కంప్యూటర్లు, కమ్యూనికేషన్స్ మధ్య క్వాంటమ్ నెట్‌వర్క్ ఛానెల్‌ను నిర్మించొచ్చు. అందుకే మన శాస్త్రవేత్తల వినూత్న పరిజ్ఞానం టెక్నాలజీ నిపుణులకు ఎంతో ఆసక్తి కలిగిస్తోంది.

# పరికరాల మనసు రాగం




శరీరానికి ధరించే స్మార్ట్‌వాచ్‌లు, రింగుల వంటివి అడుగుల సంఖ్య, గుండె వేగాన్ని లెక్కించటానికే పరిమితం కావటం లేదు. మూడ్, భావోద్వేగాలను పసిగట్టే పరికరాలుగానూ మారుతున్నాయి. ఒత్తిడిని పర్యవేక్షించుకోవటానికి మంచి సాధనాలుగా ఉపయోగపడుతున్నాయి.గుండె వేగం, రక్తంలో ఆక్సిజన్ వంటి వాటి మాదిరిగా మూడ్‌ను నేరుగా లెక్కించటం సాధ్యం కాదు. మరి ధరించే పరికరాలు దీన్ని ఎలా పసిగడతాయి? భావోద్వేగాలకు గురైనప్పుడు శరీరంలో తలెత్తే మార్పులను గుర్తించటం ద్వారా. నాడీ వ్యవస్థ పనితీరును బట్టి గుండె కొట్టుకునే సమయాల మధ్య వ్యత్యాసం (హెచ్‌ఆర్‌వీ), చర్మం ఉష్ణోగ్రత, శ్వాస తీసుకునే తీరు, నిద్ర అస్తవ్యస్తం కావటం, చెమట ఉత్పత్తి కావటం వంటివి మారుతుంటాయి. మూడ్‌ను గుర్తించటానికి పరికరాలకు ఇవే ఆధారం. దీనికి ఫిట్‌బిట్ సెన్స్ 2 మంచి ఉదాహరణ. ఇది ఎలక్ట్రోడెర్మల్ యాక్టివిటీ సెన్సర్ సాయంతో ఒత్తిడి ప్రతిస్పందనలను లెక్కిస్తుంది. వీటిని గుండె వేగం, నిద్ర తీరుతెన్నులతో సమ్మిళితం చేసి రోజువారీ ఒత్తిడి స్కోర్‌ను సృష్టిస్తుంది. శారీరక ఒత్తిడి సూచికలు పెరిగినప్పుడు దీర్ఘంగా శ్వాస తీసుకోవటం చేయాలనీ సూచిస్తుంది. యాపిల్ వాచ్ అయితే మరింత స్వీయ క్రమశిక్షణతో పనిచేస్తుంది. కేవలం మూడ్ లేదా ఒత్తిడి స్కోరును చూపించటానికి బదులు గుండె వేగం, హెచ్‌ఆర్‌వీ సాయంతో పెరుగుతున్న ఒత్తిడి స్థాయిలను గుర్తిస్తుంది. వెల్‌నెస్ ఫీచర్ల ద్వారా ధ్యానం వంటివి చేయాలని సూచిస్తుంది. సమస్య నిర్ధారణ కన్నా అప్రమత్తంగా ఉండేలా చూడటానికే ప్రాధాన్యమిస్తుంది. ఆరా రింగు నిద్ర దశలు, చర్మం ఉష్ణోగ్రతలో తేడా, గుండె వేగం వ్యత్యాసం ద్వారా రోజువారీగా 'రెడీనెస్' స్కోరును అందిస్తుంది. దీన్ని చాలామంది యూజర్లు శారీరక, మానసిక దృఢత్వంగా పరిగణిస్తుంటారు. ఆందోళన లేదా మానసికంగా అలసిపోవటం చాలావరకూ నిద్రలేమి, రాత్రిపూట పెరిగిన గుండె వేగంతో ముడిపడి ఉంటాయి మరి. వృత్తి నిపుణులు, క్రీడాకారులు ఎక్కువగా వాడే గార్మిన్ వాచ్ శక్తి, కోలుకోవటాన్ని అంచనా వేయటం ద్వారా మూడ్ స్థితిని తెలియజేస్తుంది. కొన్ని పరికరాలు ఈఈజీ హెడ్‌సెట్స్‌తో మెదడులోని తరంగాల తీరును గుర్తిస్తాయి. వీటి ఆధారంగా మూడ్‌లో మార్పులను తెలియజేస్తాయి. ఎపాక్ ఎక్స్ ఈఈజీ పరికరం ఇలాంటిదే. ఇది 14 ఛానెళ్ల హెడ్‌సెట్ వ్యవస్థ, సెలైన్ ఆధారిత ఎలక్ట్రోడ్లతో మెదడు సమాచారాన్ని వివరిస్తుంది. దీని హెడ్‌బ్యాండ్ యూజర్ ఫ్రెండ్లీగా ఉంటుంది.

మూడ్, ఒత్తిడిని శరీర ఉష్ణోగ్రత, గ్లూకోజు స్థాయులూ ప్రభావితం చేస్తాయి. అందుకే కొన్ని పరికరాలు వీటి సాయంతో మానసిక ఆరోగ్యాన్ని పసిగడతాయి.

భావోద్వేగాన్ని మరింత సమగ్రంగా పర్యవేక్షించే పరికరాలూ ఉన్నాయి. ఉదాహరణకు– ఫీల్ రిస్ట్ బ్యాండ్‌నే తీసుకోండి. ఇది గుండె కొట్టుకునే వేగం, చర్మం ఉష్ణోగ్రత, ఎలక్ట్రోడెర్మల్ సంకేతాల ఆధారంగా భావోద్వేగ స్థితిని పసిగడుతుంది. ప్రశాంతంగా ఉన్నారా? ఉద్రిక్తతకు లోనయ్యారా? ఒత్తిడికి గురవుతున్నారా? అనేది చెబుతుంది. యాప్‌తో అనుసంధానమయ్యే ఇది భావోద్వేగాలను ప్రేరేపిస్తున్న అంశాలను గుర్తించటానికీ తోడ్పడుతుంది.

# గూగుల్ డాక్స్‌లో జీమెయిల్ డ్రాఫ్ట్




క్లయింట్ ప్రపోజల్‌ను సిద్ధం చేయటానికో, సహోద్యోగులతో సమన్వయం కోసమో ఈమెయిల్‌ను రాస్తున్నారు. లేదూ తెలియజేసే విషయాన్ని మర్యాద పూర్వకంగా మార్చాలని అనుకుంటున్నారు. ఇలాంటప్పుడు గూగుల్ డాక్స్‌లో ఈమెయిల్‌ను డ్రాఫ్ట్ చేయటం ఎంతగానో ఉపయోగ పడుతుంది. గూగుల్ కంపోజ్ విండో మాదిరిగా కాకుండా ఇందులో కాన్వాస్ పెద్దగా ఉంటుంది. అంతేకాదు అధునాతన ఫార్మాటింగ్, రియల్ టైమ్ కొలాబరేషన్, వర్షన్ హిస్టరీ ఫీచర్లు కూడా అదనం. కాబట్టి మెయిల్‌ను పంపించటానికి ముందు పదాలను రిఫైన్ చేసుకోవాలనుకునే టీమ్స్‌కు ఇవి ఎంతో అనువుగా ఉంటాయి. డాక్స్‌లో గూగుల్ ప్రత్యేక ఈమెయిల్ డ్రాఫ్ట్ ఫీచర్‌నూ పొందు పరిచింది. రిసీపెంట్స్, సబ్జెక్ట్ లైన్స్, బాడీ టెక్స్ట్ వంటి భాగాలు ముందే సిద్ధంగా ఉంటాయి. డ్రాఫ్ట్ మొత్తం పూర్తయ్యాక దీన్ని జీమెయిల్‌లో నేరుగా ప్రివ్యూ కూడా చూసుకోవచ్చు. డాక్స్ నుంచి బయటకు రావాల్సిన అవసరమేమీ లేదు.

**ఎలా వాడుకోవాలంటే?**

గూగుల్ ఖాతాతో సైన్‌ఇన్ అయ్యి ఎశీఎం.ప్రశీశీస్త్రశ్రీవ.ఎశీఎ లోకి వెళ్లాలి. కొత్త బ్లాంక్ డాక్యుమెంట్ మీద క్లిక్ చేయాలి.

తర్వాత ఇన్‌సర్ట్ మీద క్లిక్ చేస్తే బిల్డింగ్ బ్లాక్స్ ఆప్షన్ కనిపిస్తుంది. ఇందులో ఈమెయిల్ డ్రాఫ్ట్‌ను ఎంచుకొని, ఇన్‌సర్ట్ చేసుకోవాలి. డాక్యుమెంట్‌లో జీఃఱఃఅ అని టైప్ చేసి, ఎంటర్‌ను నొక్కొచ్చు కూడా. అనంతరం ఈమెయిల్ వివరాలను నింపాలి. టు బాక్సులో రిసీపెంట్ ఈమెయిల్ ఐడీ టైప్ చేయొచ్చు లేదా ఈమెయిల్ అడ్రస్‌ల నుంచి కూడా ఎంచుకోవచ్చు. తర్వాత సబ్జెక్ట్ లైన్‌లో విషయాన్ని రాసి, ఈమెయిల్ మొదలెట్టొచ్చు. బోల్డ్, ఇటాలిక్స్, లిస్ట్స్ వంటి ఫార్మాటింగ్ టూల్స్‌నూ వాడుకోవచ్చు.

కావాలంటే ఫీడ్‌బ్యాక్ తీసుకోవటానికి డాక్యుమెంట్‌ను సహోద్యోగులతో షేర్ చేసుకోవచ్చు కూడా. సూచనలు, సలహాలను తీసుకొని, పొందుపరచొచ్చు.

అంతా బాగుందని అనుకుంటే పైన ఎడమ వైపున గల ప్రివ్యూ ఇన్ జీమెయిల్ మీద క్లిక్ చేయాలి. అప్పుడు జీమెయిల్ పాపప్ విండో ఓపెన్ అవుతుంది. ఇందులో డ్రాఫ్ట్ మెయిల్ కనిపిస్తుంది. చివరగా అవసరమైన సవరణలు చేసుకొని, సెండ్ మీద నొక్కితే సరి.

# నిజమైన వ్యక్తిత్వ వికాసం మొదలయ్యేది



మనం ఒక భవనాన్ని చూసినప్పుడు దాని రంగులు, కిటికీలు కనిపిస్తాయి కానీ, భూమి లోపల ఉన్న పునాది కనిపించదు. మనిషి వ్యక్తిత్వం కూడా అంతే. మీరు ఈరోజు ఎంత కాన్ఫిడెంట్‌గా ఉన్నా, లేదా ఎంత భయపడుతున్నా.. దాని వెనుక మీ జీవితంలోని మొదటి 2,000 రోజులు (మొదటి ఐదేళ్లు) ఉన్నాయి.

అంటే, ఏడేళ్ల లోపు ఒక బిడ్డను నాకు ఇస్తే, అతను భవిష్యత్తులో ఎలాంటి వాడో నేను చెప్పగలను అని. ఎలిజబెత్ హర్లాక్ ఈ కాలాన్ని 'పునాది దశ' అని పిలిచారు.

నమ్మకం అపనమ్మకం : పుట్టిన మొదటి ఏడాది బిడ్డ పుట్టిన మొదటి ఏడాదిలో నేర్చుకునే అత్యంత ముఖ్యమైన విషయం "ప్రపంచం సురక్షితమైనదా? కాదా?".

సురక్షితమైన పునాది: బిడ్డ ఏడ్చినప్పుడు తల్లి వెంటనే పాలు పట్టడం, దగ్గరకు తీసుకోవడం, ప్రేమగా నిమరడం చేస్తే.. ఆ బిడ్డ సబ్-కాన్షియస్ మైండ్‌లో "ఈ ప్రపంచం నమ్మదగినది. ఇక్కడ నా అవసరాలు తీరుతాయి" అనే నమ్మకం కలుగుతుంది. ఇది భవిష్యత్తులో ఆ వ్యక్తి ఇతరులతో ఆరోగ్యకరమైన సంబంధాలు ఏర్పరచుకోవడానికి పునాది అవుతుంది.

అభద్రతా భావం: అదే బిడ్డను పట్టించుకోకపోతే, ఆకలితో ఏడుస్తున్నా నిర్లక్ష్యం చేస్తే.. "ఎవరినీ నమ్మలేం, నా గురించి ఎవరూ పట్టించుకోరు" అనే అభద్రతా భావం మొదలవుతుంది. పెద్దయ్యాక ఇలాంటి వారు ఎవరినీ త్వరగా నమ్మలేరు.

స్వయంప్రతిపత్తి : 2 నుండి 3 ఏళ్లు

ఈ దశలో బిడ్డ తన కాళ్లపై తాను నడవడం, తన చేత్తో తాను తినడం నేర్చుకుంటాడు. అంటే తనకంటూ ఒక 'ఇచ్ఛ' ఉందని గుర్తించే సమయం.

పర్యవేక్షణ అణచివేత: బిడ్డ తనంతట తాను ఏదైనా చేయడానికి ప్రయత్నించినప్పుడు (ఉదాహరణకు: గ్లాసుతో నీళ్లు తాగడం), తల్లిదండ్రులు దాన్ని ప్రోత్సహిస్తే వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

"వద్దు.. నువ్వు పొంపేస్తావు, నీకు రాదు" అని ప్రతిదానికీ అరిస్తే.. వారిలో సందేహం, సిగ్గు మొదలవుతాయి. "నేను ఏదీ సరిగ్గా చేయలేను" అనే నెగటివ్ సెల్ఫ్-ఇమేజ్ ఇక్కడే స్టార్ట్ అవుతుంది.

చొరవ: 4 నుండి 5 ఏళ్లు

ఈ వయస్సులో పిల్లలు చాలా ప్రశ్నలు వేస్తారు. ప్రతిదీ తెలుసుకోవాలని కుతూహల పడతారు. ప్రపంచాన్ని ఒక 'ప్లే గ్రౌండ్' లా చూస్తారు.

సృజనాత్మకత: పిల్లల ప్రశ్నలకు ఓపికగా సమాధానం చెప్తూ, వారి ఆటలను ప్రోత్సహిస్తే వారిలో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత పెరుగుతాయి.

అపరాధభావం: వారి ప్రశ్నలను విసుక్కుంటే, వారి ఆటలను అల్లరిగా భావించి శిక్షిస్తే.. "నేను ఏదో తప్పు చేస్తున్నాను" అనే గిల్ట్ ఫీలింగ్ వారిలో నాటుకుపోతుంది. పెద్దయ్యాక వీరు ఏ కొత్త పని మొదలుపెట్టాలన్నా భయపడతారు.

సో-కాల్డ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్స్, మోటివేషనల్ స్పీకర్లు ఇచ్చే చిట్కాలు (ఉదాహరణకు: అద్దం ముందు నిలబడి గట్టిగా అరవడం) ఈ లోతైన పునాది గోడలను మార్చలేవు.

ఎందుకంటే...

మీరు 30 ఏళ్ల వయస్సులో "నేను కాన్ఫిడెంట్‌గా ఉండాలి" అని అనుకుంటున్నారు. కానీ మీ సబ్-కాన్షియస్ మైండ్‌లో 3 ఏళ్ల వయస్సులో పడ్డ "నువ్వు ఏదీ సరిగ్గా చేయలేవు" అనే ముద్ర అలాగే ఉంది. పైన మీరు ఎన్ని కోట్లు వేసుకున్నా, లోపల ఆ చిన్న పిల్లాడు ఇంకా భయపడుతూనే ఉంటాడు.

ఆ చిన్ననాటి ముద్రలను గుర్తించి, వాటిని రీ-ప్రోగ్రామ్ చేయడం, మీ ఇన్నర్ చైల్డ్ ను హీల్ చేయడం. కేవలం బాడీ లాంగ్వేజ్ మార్చడం కాదు.

ఇదే నిజమైన వ్యక్తిత్వ వికాసం

మీరు ఇప్పుడు ఎలాంటి సమస్య ఎదుర్కొంటున్నా (ఉదాహరణకు: స్టేజ్ ఫియర్, రిలేషన్షిప్ సమస్యలు), దానికి మూలాలు మీ మొదటి ఐదేళ్లలో ఎక్కడ ఉన్నాయో వెతకండి. "నన్ను చిన్నప్పుడు అతిగా కంట్రోల్ చేశారా?" "నా అవసరాలను నా తల్లిదండ్రులు గుర్తించారా?"

ఈ విశ్లేషణే మీ పాత వ్యక్తిత్వాన్ని 'బ్రేక్' చేస్తుంది. మీ చిన్నతనంలో మీకు దక్కని ప్రోత్సాహాన్ని ఇప్పుడు మీరు మీకు ఇచ్చుకోవాలి. దీనినే '=వజుఖితీవత్‌అఅస్త్ర ఎశీబతీంవశ్రీట' అంటారు. మీ అంతరాత్మతో మీరు మాట్లాడే తీరును మార్చుకోవాలి.

"నీకు చేతకాదు" అనే మాటను "నువ్వు నేర్చుకోగలవు" అనే మాటతో రీప్లేస్ చేయాలి. (పరిమితులకు ఆవల) ఒక్కసారి మీ మూలాలు మీకు అర్థమైతే, పాత గాయాలు మీ వ్యక్తిత్వాన్ని శాసించవు. మీరు ఒక స్వేచ్ఛా జీవిగా మారుతారు. ఎదుటివారి సర్టిఫికేట్లతో సంబంధం లేకుండా మీ లెగసీని మీరు నిర్మించుకుంటారు.మొదటి ఐదేళ్లు మీ వ్యక్తిత్వానికి పునాది వేశాయి. అది మీ తప్పు కాదు. కానీ 25 లేదా 30 ఏళ్ల వయస్సులో కూడా అదే పాత భయాలతో బ్రతకడం మీ బాధ్యతారాహిత్యం అవుతుంది. మిమ్మల్ని మీరు రీ-డిజైన్ చేసుకోగలరు!

ఎలిజబెత్ హర్లాక్ చెప్పినట్లు, వ్యక్తిత్వం అనేది 'డైనమిక్'. అంటే దాన్ని మార్చుకోవచ్చు. మీ పునాది గోడల్లో పగుళ్లు ఉన్నాయని తెలిస్తే, వాటిని సిమెంట్ వేసి పూడ్చవచ్చు. ఆ పునాదిని అర్థం చేసుకోవడమే

ఈరోజు ఒక్క నిమిషం కళ్ళు మూసుకుని మీ ఐదేళ్ల వయస్సును గుర్తు తెచ్చుకోండి. అప్పుడు మీరు ఎలా ఉండేవారు? మీ చుట్టూ ఉన్నవారు మిమ్మల్ని ఎలా చూసేవారు? ఆ జ్ఞాపకాల్లోనే మీ వ్యక్తిత్వ రహస్యం దాగి ఉంది.

# ప్రీ వెడ్డింగ్ షూట్‌లపై ఛత్తీస్‌గఢ్‌లో సామాజిక యుద్ధం



భారతీయ సమాజంలో ఎంతో ఔన్నత్యమున్న పెళ్లి వేడుకల్లో పాశ్చాత్య పోకడలు, రీల్స్ మోజు ఎక్కువ అవుతున్నాయని.. ఇవి మన మర్యాదలకు విరుద్ధమని ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని సామాజిక సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పెద్ద బిజినెస్ ప్యాకేజీలా మారిన ప్రీ వెడ్డింగ్ షూట్‌లకు కనీసం రూ.50,000 నుంచి రూ.3 లక్షల వరకు ఖర్చవుతోంది. మధ్యతరగతి కుటుంబాలకు ఇది అదనపు భారమని తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. తమ సామాజిక వర్గంలో ఈ షూట్‌లను పూర్తిగా నిషేధిస్తున్నట్లు రాష్ట్ర సాహు సంఘం జాయింట్ సెక్రటరీ ప్రదీప్ సాహు పేర్కొన్నారు. మన నాగరిక సమాజానికి ఇవి విరుద్ధమని కుంబీ సమాజ్ అధ్యక్షుడు రంజిత్ భావు సైతం మండిపడ్డారు. విడాకుల కేసుల్లో ఈ షూట్‌ల ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలోకి వస్తే అమ్మాయిల భవిష్యత్తుకు పెద్ద ప్రమాదమని ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ కిరణ్మయి నాయక్ హెచ్చరించారు. ఈ షూట్‌లతో సామాజిక అనర్థాలు జరుగుతున్నాయని రాష్ట్రంలోని ధంగర్ సమాజ్ కార్యదర్శి ఆశిష్ ధంగర్, సిక్కు సమాజ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ నిరసన వ్యక్తం చేశారు.

# పేలుతున్న పాత టీవీలు..




పాత టీవీలు పేలడానికి కారణం ఏంటి?

పాత టీవీలు పేలడానికి చాలా కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైనవిగా వీటిని చెప్పుకోవచ్చు.

- కెపాసిటర్లు పూర్తిగా పొడి బారిపోవటం.
- లోపల చెత్త పేరుకుపోవటం వల్ల బాగా హీటెక్కిపోవటం.
- లూజ్ కనెక్షన్లు.
- పవర్ సప్లైలో హెచ్చుతగ్గులు.
- సీఆర్‌టీ టీవీల్లో హైటెన్షన్ సమస్యలు రావటం.
- పాత టీవీలను ఎలా వాడుకోవాలి?
- పాత టీవీలకు కచ్చితంగా స్టెబిలైజర్ వాడాల్సిందే. అది కూడా మంచి కంపెనీకి చెందినదై ఉండాలి.
- గాలి, సరైన వెలుతురు తగిలే చోట టీవీలను ఉంచాలి.
- టీవీలను గోడకు అతి దగ్గరగా ఉంచకూడదు. కనీసం 6 నుంచి 8 అంగుళాల దూరం ఉంచాలి.
- టీవీలో దుమ్ము చేరకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ ఉండాలి.

పాత టీవీలను ఎక్కువ గంటలు ఏకధాటిగా వాడకూడదు. ప్రతి రెండు నుంచి మూడు గంటలకోసారి విరామం ఇస్తూ ఉండాలి. టీవీని సరైన విధంగా ఆఫ్ చేయాలి. వర్షాలు పడుతున్న సమయంలో ప్లగ్‌ను స్విచ్ బోర్డు నుంచి పూర్తిగా తొలగించాలి. టీవీ కొని 10 నుంచి 12 సంవత్సరాలు అవుతుంటే కచ్చితంగా వాటి వాడకం తగ్గించాలి. లేదా పూర్తిగా దాన్ని వాడటమే మానేయాలి. ఒకవేళ వాడాలని అనుకుంటే ప్రతీ రెండు నుంచి మూడు గంటలకు ఒకసారి విరామం ఇస్తూ ఉండాలి. వింత శబ్దాలు, పొగ, వాసన వస్తున్నా.. పదే పదే టీవీ ఆఫ్ అవుతున్నా జాగ్రత్త పడండి. దాన్ని ఉపయోగించకుండా ఉండటమే మంచిది.

# 'అ' అంటే 'అల్లం'.. రక్షణ కవచంలా..



అ' అంటే అల్లం. అన్నాన్ని అల్లంతో మొదలు పెట్టాలంటుంది ఆయుర్వేదశాస్త్రం. అల్లమూ, తగినంత సైంధవ లవణమూ కలిపి ముద్దగా నూరి రోజూ అన్నంలో ఒక చెంచాడు మొదటి ముద్దగా తినండి. రోగం వచ్చే దారిలో ద్వారపాలకుడుగా నిలుస్తుంది. వాతం, సయా టికా నడుంనొప్పి, మెడనొప్పి, మడమ నొప్పి, మోకాళ్ళ నొప్పులకు ఇది అద్భుత చికిత్స! అన్నంలో ముందుగా స్వీటు తింటే ఆకలి మసకబారుతుంది. అల్లం తింటే జాఠరాగ్ని ప్రజ్వరిల్లుతుంది! స్థూలకాయానికి, కొవ్వు ఎక్కువగా ఉన్నవారికి ఇది మేలు చేస్తుంది. ఊపిరి తిత్తుల్ని కమ్ముకున్న కఫాన్ని ఎండించే అగ్నిశక్తి అల్లం. దగ్గు, జలుబు, ఉబ్బసం, ఆయాసాలకు అల్లం జవాబుదారిగా పనిచేస్తుంది. వాతావరణ మార్పులతో ఉధృతమయ్యే అలర్జీల్ని అల్లం అడ్డుకుంటుంది. పడిశభారం తక్షణం తగ్గుతుంది. దగ్గు,ఉబ్బసం శాంతిస్తాయి. రక్తహీనతతో అలసట, లివర్ దౌర్భల్యాలు, కడుపులో ఎసిడిటీ, కడుపు నొప్పి, మూత్రంలో మంటల్ని తగ్గిస్తుంది. బోదకాలు వ్యాధికి అల్లం గొప్ప ఔషధం. 'వృషణాలలో వాపు' వచ్చిన వారికి ఇది మేలు చేస్తుంది. షుగరు, బీపీల్ని తగిస్తుందే గానీ పెంచదు. బక్కచిక్కిపోయేవాళ్లకీ, క్షీణింపచేసే టీబీ, మస్క్యులర్ డిస్ట్రఫీ లాంటి వ్యాధులకీ అల్లమే అణ్వాయుధం! జీవశక్తిని తట్టి లేపుతుంది. అల్లం ముక్కలూ+సైంధవ లవణం+అవి మునిగేదాకా నిమ్మరసం+కావాలనుకుంటే తగినంత తేనె కలిపి, గాజు సీసాలో భద్రపరు చుకుని, రోజూ ఒక చెంచాడు తీసుకుంటే పైన చెప్పిన లక్షణాలన్నీ తగ్గుతాయి. మనసు సంగీతంలా ప్రశాంతంగా ఉంటుంది. అలసట తీరుస్తుంది. చిరాకులు పరాకులు తగ్గి ఉత్సాహం పెరుగుతుంది. పరీక్షల్లో కష్టపడే విద్యార్థులకు రోజూ దీన్ని ఇవ్వండి. పిల్లలు తేలికగా పరీక్షలు రాస్తారు.అల్లం రసానికి సమంగా తేనె కలిపి అర కప్పు చొప్పున రోజూ రాత్రిపూట తాగుతుంటే, మగవాళ్లు కొత్త పెళ్లికొడుకులా తయారవు తారు.

# అరెరే సర్కారు స్థలం..అద్దె ప్రైవేటు పరం



**పిఠాపురం, సర్పవరం:** ప్రభుత్వ స్థలాలు యథేచ్ఛగా ఆక్రమణకు గురవుతున్నాయి. రహదారుల వెంట కాలువలను ఆక్రమించేస్తున్నారు. చెరువులు, ముఖ్యమైన పంట కాలువలనూ వదలడం లేదు. ముఖ్యమైన ప్రాంతాల్లో నేతల సహకారంతో రాత్రికి రాత్రే రోడ్ల పక్కన దుకాణాలు వెలుస్తున్నాయి. ఇంత జరుగుతున్నా.. విలువైన స్థలాలను కాపాడాల్సిన వివిధ శాఖలు చోద్యం చూస్తున్నాయి.

పిఠాపురం పురపాలిక పరిధిలోని ర.భ.శాఖ, జాతీయ రహదారి వెంట విలువైన ప్రాంతాల్లో నేతల సహకారంతో రోడ్ల పక్కన దుకాణాలు నెలకొల్పి అద్దెలకు ఇచ్చేస్తున్నారు. పంట కాలువలు, దోబీఘాట్ స్థలాలదీ ఇదే పరిస్థితి. ఈ సమస్యలపై సీపీఎం, సీపీఐ, ఇతర ప్రజాసంఘాలు పాడా, పురపాలిక అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా.. పట్టించుకోవడం లేదని ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. శాఖల మధ్య సమన్వయలోపం కారణంగా పర్యవేక్షణ లేక ఆక్రమణలు పెరుగుతున్నాయనేది వారి వాదన. ముఖ్యంగా పట్టణ పరిధిలోని జగ్గయ్యచెరువులో ప్రభుత్వ బాలికల పాఠశాలను ఆనుకుని, ర.భ.శాఖ రహదారి వెంట దాదాపు పది దుకాణాలు పదేళ్లుగా కొనసాగుతున్నాయి. గతంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఓసారి తొలగించినా మళ్లీ అదే పరిస్థితి నెలకొంది. ఇక చెరుకుల కాలువ వెంట, అగ్రహారం దోబీఘాట్, కాకినాడ రోడ్డులో 70 సెంట్ల స్థలం అన్యాక్రాంతం అవుతోంది. ఇదిలా ఉంటే పాదగయ క్షేత్రం నుంచి విరవాడ కూడలి, భీమ్‌నగర్, రాపర్తి కూడలి వరకు జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న పంట కాలువను ఆక్రమించి వంతెనలు, దుకాణాలు సిద్ధం చేసుకుంటున్నారు. పంట పొలాలను లేఅవుట్లుగా మారుస్తూ కాలువలను అందులో కలిపేసుకుంటున్నారు. పిఠాపురం పురపాలిక కమిషనర్ కనకారావును అడగ్గా గతంలో ఓ సారి పట్టణంలో ఆక్రమణలు తొలగించామని, మరోసారి ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు.

**కాకినాడ గ్రామీణంలో..**

కాకినాడ గ్రామీణ నియోజకవర్గం తిమ్మాపురం నుంచి పిఠాపురం వెళ్లే రోడ్డులో సబ్‌స్టేషన్ వద్ద ర.భ.శాఖ రోడ్డు పక్కన స్థలాలు కబ్జా చేసి దుకాణాలు కట్టేసి, రాజకీయ నాయకుల ప్రోద్బలంతో పదేళ్లుగా అద్దెలు కూడా వసూలు చేస్తున్నారు. రమణయ్యపేట బాపన్నదొర కాలనీలో ప్రభుత్వ స్థలం ఆక్రమించి 6 దుకాణాలు వెలిశాయి. రమణయ్యపేట–సర్పవరం రోడ్డు, సర్పవరం గ్రామంలో ర.భ.శాఖ రోడ్డును ఆక్రమించేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. తూరంగి, ఇంద్రపాలెంలోనూ ఈ పరిస్థితి ఎక్కడికక్కడే ఉంది. సూర్యారావుపేట పరిధి ప్రధాన రహదారి కూడళ్లలో పలుచోట్ల దుకాణాలు వెలిశాయి.

# అమ్మ భాషకు సాటి లేదు



**మలాపురం, గ్రామీణం, కలెక్టరేట్:** భావం, భావోద్వేగం, సంతోషం, దుఃఖం.. ఇలా మనిషి తన భావాన్ని వ్యక్తం చేయడానికి అమ్మభాషకు మించినది మరొకటి లేదని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో నందమూరి తారకరామారావు వేదికపై మూడో ప్రపంచ తెలుగు మహాసభలను గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఛాన్సలర్, కిమ్స్ ఛైర్మన్ కేవీవీ భద్రాచలం సీతారామచంద్ర స్వామి, విజయవాడ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానాలకు చెందిన ప్రచార రథాలను తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఛైర్మన్ మోషేను రాజు, భాజాపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, కూడిపూడి సూర్యనారాయణ రావు, పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వశ్వరరావు, గిడ్డి సత్యనారాయణ,



రామోజీరావు, మొల్ల, పొట్టి శ్రీరాములు, తెలుగు తల్లి విగ్రహాలు

సత్యనారాయణరాజు(చైతన్య రాజు) ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. పలువురు ప్రముఖులు తెలుగు భాష గొప్పదనాన్ని చాటి చెప్పారు. ఉదయం 10 గంటలకు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, చాగంటి కోటేశ్వరరావు, గరికపాటి నరసింహారావు జ్యోతి ప్రజ్వలన చేసి తెలుగు మహా సభలను ప్రారంభించారు.

**ఆకట్టుకున్న స్టాల్స్..:** ప్రపంచ తెలుగు మహాసభల వేదిక వద్ద పలు రకాల చేతివృత్తులు, ఇతర కళాకృతులతో స్టాల్స్ ఏర్పాటు చేశారు. సభలకు వచ్చిన విద్యార్థులు, ప్రజలు వీటిని ఆసక్తిగా తిలకించారు. వాడపల్లి వేంకటేశ్వర స్వామి, అన్నవరం వీరవెంకట సత్యనారాయణ స్వామి, ద్వారకా తిరుమల వేంకటేశ్వర స్వామి, సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి, రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు, జేసీ నిశాంతి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**విగ్రహాల ఏర్పాటు..:** తెలుగు మహాసభల్లో తెలుగు భాష అభివృద్ధికి పాటుపడిన పలువురు ప్రముఖుల విగ్రహాలను సభా ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. రామోజీ గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, రతన్ టాటా, సినీ దర్శకుడు బాపు, సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఆంధ్ర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ, మహిళా సాహితీవేత్త మొల్లమాంబ, గురజాడ అప్పారావు, అమరజీవి పొట్టి శ్రీరాములు, గౌతమ బుద్ధుడు, సర్‌ఆర్థర్ కాటన్ వంటి ప్రముఖుల విగ్రహాలను ఏర్పాటు చేశారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



**రౌతులపూడి:** మండలంలోని మల్లంపేట గ్రామంలో శనివారం ఎన్టీఆర్ ట్రస్ట్, సీహెచ్‌సీ డైరెక్టర్ రెడ్డి చిన్నయ్య నాయుడు, సినీ నటుడు రెడ్డి కార్తికేయ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మమత, రాఘవ, పుష్ప, ఆస్పత్రికి చెందిన నిపుణుల బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రసూతి, మెదడు, ఎముకలు, గుండె, కంటి, మూత్ర తదితర విభాగాలకు చెందిన వైద్య బృందం 350 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఎంపీపీ రాజ్యలక్ష్మి, నాయకులు పైలా పైడిరాజు, భాస్కర్ బాబు, రెడ్డి బుల్లి అబ్బాయి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుల ఆరోగ్యంపై నిపుణుల బృందం పర్యవేక్షణ



**కంబాలచెరువు(రాజమహేంద్రవరం):** కల్తీ పాల ఘటనకు సంబంధించి రాజమహేంద్రవరంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న కిడ్నీ బాధితులను శనివారం హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్యుల బృందం పరిశీలించింది. హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రి న్యూరాలజీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సుభాష్ కౌల్, డాక్టర్ కె.క్రాంతికుమార్ (క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్, అపోలో ), డాక్టర్ ఆదర్శ్ సింగంశెట్టి (క్రిటికల్‌కేర్ మెడిసిన్ విభాగ సీనియర్ కన్సల్టెంట్, అసిస్టెంట్ డైరెక్టర్, ఏఐజీ) డాక్టర్ వెంకటకృష్ణ చైతన్య కోడూరి (సీనియర్ కన్సెల్టెంట్ న్యూరాలజిస్ట్, న్యూరోఇంటర్‌వెన్షనిస్ట్, కిమ్స్)తో కూడిన నలుగురు వైద్యుల బృందం నగరానికి చేరుకుని బాధితుల ఆరోగ్య పరిస్థితిపైచర్చించారు. అధునాతన వైద్యం అందించే విధానాన్ని వైద్యులకు వివరించారు.

# ఉలికిపడిన వేట్లపాలెం



**కాకినాడ, సామర్లకోట గ్రామీణం,** సామర్లకోట, పెద్దాపురం, పిఠాపురం, పెదపూడి, న్యూస్‌టుడే: సామర్లకోట మండలం వేట్లపాలెంలో శనివారం మధ్యాహ్నం భారీ విస్ఫోటనం సంభవించింది. ఈ ఘటనలో 20 మంది సజీవ దహనమవ్వడంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో విషాదం అలుముకుంది. క్షతగాత్రులు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బాణసంచా కేంద్రంలో పేలుళ్ల ధాటికి కార్మికుల శరీరభాగాలు ఛిద్రమయ్యాయి. ఎటుచూసినా భీతావాహ పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ యంత్రాంగమంతా ఘటనాస్థలానికి చేరుకుంది. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, స్థానికులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పేలుళ్ల శబ్ధానికి సమీప గ్రామాల్లో ఇళ్లు కంపించాయి.

# మత్స్యకార కుటుంబాలకు వలలు, పడవల పంపిణీ

**మొగల్తూరు:** రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో నరసాపురం మండలం పీఎం లంకలో 100 మంది మత్స్యకార కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. లక్ష విలువైన పడవ, వలలు పంపిణీ చేశారు. బేలూరు మఠం కార్యదర్శి సచ్చిదానంద మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంతోనే ఇది సాధ్యమవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సీహెచ్ నాగరాణి, జేసీ రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో దాసి రాజు, మత్స్యశాఖ అధికారులు, పలువురు స్వామీజీలు, తదితరులు పాల్గొన్నారు.

# దాడి.. ఆపై దోపిడీ



**అంబాజీపేట:** ఇంట్లో ఒంటరిగా ఉన్న ఓ వృద్ధురాలిపై దాడి చేసి ఆమె మెడలోని బంగారు గొలుసుతో గుర్తుతెలియని వ్యక్తి పరారయ్యాడు. అంబాజీపేట ఎస్సై చిరంజీవి కథనం ప్రకారం.. మాచవరం గ్రామానికి చెందిన ర్యాలి సత్యనారాయణ ఇంట్లో అతని అత్తయ్య దేవగుప్తపు లక్ష్మి నివాసం ఉంటున్నారు. శనివారం తెల్లవారు జామున ఇంటి ఆవరణలో ఉన్న బాత్‌రూమ్‌కి వెళ్లి వస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఆమె తలపై గాయపరిచాడు. అనంతరం లక్ష్మి మెడలో ఉన్న 9 గ్రాముల బంగారు గొలుసుతో పరారయ్యాడు. సమీపంలో నివాసముంటున్న అతని అల్లుడు సత్యనారాయణకు జరిగిన సంఘటనను లక్ష్మి వివరించింది. దాంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలాన్ని పి.గన్నవరం సీఐ ఆర్.భీమరాజు, ఎస్సై కె.చిరంజీవిలు పరిశీలించారు. లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# గోదావరి జిల్లాల సమాచారం

# వేట్లపాలెం బాణసంచా కేంద్రంలో పేలుడుతో భీతావహం



**కాకినాడ, రాజమహేంద్రవరం,** సామర్లకోట గ్రామీణం, సామర్లకోట, పెద్దాపురం, పిఠాపురం, పెదపూడి, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం అంటే బాణసంచా తయారీకి పెట్టింది పేరు. ఇప్పుడదే వారి పాలిట మృత్యువుగా మారింది. టపాసుల తయారీనే ఉపాధిగా చేసుకున్న బడుగుల బతుకులు బుగ్గిపాలయ్యాయి. 2008లో ఓసారి ఇదే గ్రామంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు చోటుచేసుకుని అయిదుగురు చనిపోయారు. తాజాగా భారీ విస్ఫోటం జరిగి 20 మంది మృత్యువాత పడ్డారు. వీరిలో ఒక్క వేట్లపాలెం నుంచే 15 మంది మృతిచెందడం విషాదకరం. సుమారు 15వేలకు పైగా జనాభా కలిగిన ఈ గ్రామంలో 5 బాణసంచా తయారీ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. అనేక మంది ఏళ్లుగా ఇదే వృత్తిగా జీవనం సాగిస్తున్నారు. 2018లో జి.మేడపాడు సమీపంలో పేలుడు ఘటనలో 8 మంది మృతిచెందారు.

**సంఘటన ప్రాంతంలో గుమిగూడిన జనం**

**హృదయ విదారక దృశ్యాలు..**

గ్రామాల్లో ఉపాధి అవకాశాలు కరవై స్థానిక బాణసంచా కేంద్రంలో పనిచేస్తున్నవారిలో ఎక్కువ మంది పొట్టకూటి కోసం పనిచేస్తున్న నిరుపేదలే. మృతుల్లో 12 మంది ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడం గమనార్హం. ఘటనా ప్రాంతంలో ఎటు చూసినా మృతుల శరీర భాగాలతో శవాల దిబ్బగా మారింది. ఎవరిని కదిపినా కనిపించని తమ వారి కోసం తపిస్తున్న హృదయ విదారక దృశ్యాలే కనిపించాయి.

# కుమారుడి చితి ఆరకముందే ప్రాణాలు విడిచిన తండ్రి



**దేవరపల్లి:** ఒక్కగానొక్క కుమారుడి మృతిని తట్టుకోలేని ఓ తండ్రి.. ఆయన చితి మంటలు ఆరకముందే ప్రాణాలు వదిలేశాడు. ఈ విషాద ఘటనకు సంబంధించి బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దేవరపల్లికి చెందిన ఓరుగంటి నాగరాజు(67)కు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇద్దరికీ వివాహాలు చేశారు. కుమారుడు ప్రతాప్(40)కు ఇద్దరు కుమార్తెలు. అనారోగ్యానికి గురైన ప్రతాప్ రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. మృతదేహాన్ని శనివారం ఉదయం ఇంటికి తీసుకొచ్చారు. వృద్ధాప్యం, కుమారుడు అనారోగ్యానికి గురయ్యాడన్న బెంగతో కొన్ని రోజులుగా మంచానికి పరిమితమైన నాగరాజుకు ఈ విషయం చెప్పలేదు. అంత్యక్రియలకు తరలించే ముందు ఆఖరి చూపు కోసం కుమారుడి మృతదేహాన్ని చూపించడంతో 'కోటి ఆశలు నీపై పెట్టుకుంటే, ఒంటరిని చేసి వెళ్లిపోయావా' అంటూ కన్నీరుమున్నీరయ్యారు. సాయంత్రం 4 గంటల సమయంలో ప్రాణాలు విడిచారు. కుమారుడి చితి ఆరక ముందే తండ్రి కూడా మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు

# ఉల్లాసంగా.. ఉత్సాహంగా





## బీవీసీలో ముగిసిన యువజనోత్సవం

**అమలాపురం రూరల్:** అమలాపురం భట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి యువజనోత్సవం మయూక2026 ఘనంగా ముగిసింది. రెండో రోజు శనివారం జరిగిన కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు తనికెళ్ల భరణి, సినీ హీరో నిఖిల్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ మేనేజ్‌మెంట్ విభాగాల్లో వివిధ క్రీడా, సాంస్కృతిక పోటీల్లో విజేతలకు రూ. 5 లక్షల విలువైన నగదు బహుమతులు, ట్రోఫీలను కళాశాల ఛైర్మన్ బోనం కృష్ణ సతీష్, బీవీసీ అక్షర్ ఇంటర్నేషనల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ బోనం విజయలకిష్మ్ ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో బీవీసీ ఓడలరేవు ప్రథమ స్థానం, కిమ్స్ అమలాపురం జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. బాస్కెట్ బాల్‌లో సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీ ప్రథమ, ఆదిత్య డిగ్రీ కళాశాల ద్వితీయ, త్రోబాల్ మహిళా విభాగంలో బీవీసీ ఓడలరేవు ప్రథమ, బీవీసీ భట్లపాలెం ద్వితీయ స్థానాలు, కోకో మహిళా విభాగంలో సూరంపాలెం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ప్రథమ, బీవీసీ భట్లపాలెం ద్వితీయ స్థానాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జేవీసీ రామారావు తెలిపారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలో ప్రముఖ గాయకుడు రామ్ మిరియాల బృందం ఆలపించిన పాటలు అలరించాయి. బ్యాండు మేళం సినీ బృందం, హీరోయిన్ శ్రీదేవి, హీరో రోషన్, నిర్మాత కోన వెంకట్, దర్శకుడు సతీష్ పాల్గొని సందడి చేశారు. బీవీసీ గ్రూప్ అధినేత బోనం కనకయ్య, ప్రిన్సిపాల్స్ మహేశ్వర దత్తు, టీవీ జనార్దనరావు, మయూక కన్వీనర్లు కె.శ్రీనివాస్, బీఎస్ఎస్ ఫణిశంకర్, క్రీడా, సాంస్కృతిక విభాగాల కోఆర్డినేటర్లు, వివిధ విభాగాల అధిపతులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జక్కం కృష్ణారావు పాల్గొన్నారు.

# ఖర్చుకు వెనుకాడని పెళ్లి బృందాలు



**రాయవరం:** ఆకాశమంత పందిరి.. భూదేవంత అరుగు.. ఒకప్పుడు గోదావరి జిల్లాల్లో పెళ్లిళ్లంటే ఇలానే మాట్లాడే వారు. ఫలానా వారి తోటలో కొబ్బరాకులు, పూలంటూ పురమాయించేవారు. ఇంటి వద్దే చలువ పందిళ్లు, మండపాల ఏర్పాటుతో ఐదు రోజుల పాటు చేసే పెళ్లిని పది కాలాల పాటు చెప్పుకొనేవారు. మళ్లీ ఇప్పుడు ఆ రోజులను గుర్తు చేస్తూనే.. హంగూ ఆర్భాటాలు, అంగరంగ వైభోగాలతో దక్షిణాది సంప్రదాయానికి ఉత్తరాది మెరుగులు అద్ది, ఖర్చుకు వెనుకాడకుండా జరిపిస్తున్నారు. ముఖ్యంగా ఏ శుభకార్యం చేయాలన్నా ముందుగా ఏసీ కల్యాణ మండపాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు.

**జాబితా తయారీలో వధూవరులు**

పెళ్లి ఎక్కడ చేసుకోవాలి? ఏ మండపంలో చేయాలి.. మెనూ ఏంటనేది వధూవరులే ఓ పెద్ద జాబితా తయారు చేసుకుంటున్నారు. జీవితకాలం గుర్తుండి పోయేలా వివాహాన్ని చేసుకోవాలని ఆశించే వధూవరులు పెళ్లికి వచ్చే స్నేహితులు, కుటుంబ సభ్యుల రాకను దృష్టిలో ఉంచుకుని అత్యాధునిక ఏసీ కల్యాణ మండపంలోనే చేసుకోవాలని భావిస్తున్నారు. వాటి అద్దె, లంచ్, డిన్నర్, అలంకరణకు కనీసం రూ.10 నుంచి రూ.15 లక్షల వరకు చేస్తున్నారని రాయవరం గ్రామానికి కల్యాణ మండపం నిర్వాహకుడొకరు చెప్పారు.